సమావేశము – VIII
వాల్యూము – III
నెం. 5

వెల : రూ. 22-00
16 నవంబరు, 2017
గురువారం,
(శక సం. 1939,
కార్తీక – 13)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : | ... | 15 |
| | 1. ప్రత్యేక ప్రస్తావనలు | | |
| | 2. పిటిషన్స్ | ... | 16 |
| III. | లఘు చర్చ : | ... | 17 |
| | 'రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు మరియు కళాశాలల ఏర్పాటు' గురించి | | |

# తెలంగాణ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - పదిహేనవ రోజు)

## గురువారం, నవంబరు 16, 2017

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**మిస్టర్ ఛైర్మన్:** అందరికి నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ ప్రారంభిద్దాం.

### I. ప్రశ్నోత్తరాలు

### కస్తూర్బా పాఠశాలల విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు

ప్రశ్న నెం. 2380 (7)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.,:- గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి(విద్య)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో గల కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు ప్రాచీన మరియు సాంప్రదాయక, సాంస్కృతిక విలువలను నేర్పించేందుకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఇ) సదరు విద్యార్థులకు పారితోషకం చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) లేదండీ. అయితే రాష్ట్రంలోని పాఠశాలలన్నింటిలో ప్రాచీన, సాంప్రదాయక, సాంస్కృతిక విలువలను చేరుస్తూ రెగ్యులర్ పాఠ్యాంశాలను రూపొందించడమయింది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) లేదండీ.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, అనేక కారణాల వలన పాఠశాలలకు వెళ్లని ఆడపిల్లల కోసం ఏర్పాటు చేసిన విద్యాలయాలే ఈ కస్తూర్బా పాఠశాలలు. గతంలో ఈ విద్యార్థుల కోసం హరివిల్లు అనే వేసవి శిబిరాలను నిర్వహించేవారు. ఈ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఉత్తేజం ఏర్పడుతుంది. వారు మానసిక, శారీరక ఎదుగుదలకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కాబట్టి ఇక్కడి పిల్లలకు జానపద, పురాతన, సాంప్రదాయక, సాంస్కృతిక కళల పట్ల, సంగీతం, డ్రాయింగ్ మొదలగు వాటిలో శిక్షణ ఇస్తున్నారా? ఆ విధంగా శిక్షణ తీసుకున్న తరువాత ఉపాధి మార్గాలుగా ఎంత వరకు ఉపయోగపడుతున్నాయని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):-** కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాఠశాలలకు వెళ్లని పిల్లలు ఎవరైతే ఉన్నారో ఆ బాలికల కొరకు ఏర్పాటు చేయబడినవే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు. ఇవి గతంలో ప్రతి మండలానికి ఒకటి ఉండేది. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు అనేది ఉంటుంది. దానిలో కేవలం 8వ తరగతి వరకు చదివే పిల్లలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం గ్రాంటు ఇస్తుంది. కానీ పిఎబిలో లేనటువంటి విషయం అయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ కెసిఆర్‌గారు వచ్చిన తరువాత 9 మరియు 10వ తరగతులను కూడా నిర్వహిస్తున్నాం.

పునర్ వ్యవస్థీకరణలో భాగంగా మన రాష్ట్రంలో కొత్తగా మండల కేంద్రాలు ఏర్పడ్డాయి కాబట్టి, ఈ కస్తూర్బా గాంధీ విద్యాలయాలను కొత్త మండలాలలో కూడా ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా? ఈ విద్యాలయాల నిర్మాణాలు ఊరికి దూరంగా ఉంటాయి. మౌలిక వసతులు లేక ఆడపిల్లలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు మరియు

భయాందోళనలకు గురవుతున్నారు. కాబట్టి, మౌలిక వసతులను పెంపొందించడానికి కేంద్రప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయ్యేందుకు అవకాశం ఉంటుందా? అదే విధంగా అందులో కాంట్రాక్ట్ (క్వాలిఫైడ్) టీచర్స్‌కు సరైన వేతనాలు ఇవ్వకపోవడం వల్ల నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. మంత్రిగారు అక్కడి బోర్డులో సభ్యులుగా ఉన్నారు కాబట్టి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి వారికి జీతాలు పెంచే ఆలోచనలో ఉన్నారా? అటువంటి ప్రతిపాదన వారి పరిశీలనలో ఉన్నదా? అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఉన్న మౌలిక వసతులేమిటి? అదే విధంగా దానిలో పనిచేసే ఉద్యోగుల జీత, భత్యాల గురించి వివరించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ నారదాసు లక్ష్మణ్‌రావు (స్థానికసంస్థలు – కరీంనగర్):–** అధ్యక్షా, కస్తూర్బా గాంధీ విద్యాలయాలల్లో సాంస్కృతిక విలువలను నేర్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారా అంటే గౌరవ మంత్రిగారు లేదనే సమాధానం ఇచ్చారు. కానీ అటువంటి కార్యక్రమాలు చాలా అవసరం. పిల్లలకు విద్యార్థి దశ నుండే సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తే వారి వ్యక్తిత్వ , మానసిక వికాసానికి తోడ్పడతాయి. విద్య ఎప్పుడు కూడా ఆట, పాటలతోటి, సాంస్కృతిక కార్యక్రమాలతోటి బోధించడం జరగాలి గానీ బలవంతంగా విద్యను నేర్పించరాదు. అంతేగాకుండా మన అస్థిత్వం, ఆత్మగౌరవం వంటి అంశాలు మనం నివసించే ప్రాంతం మీద, మనం మాట్లాడే భాష మీద మనం ఆచరించే సంస్కృతి, సాంప్రదాయాల మీదనే ఆధారపడి ఉంటుంది. అదే విధంగా మన కళలను, సాంప్రదాయాలను, సంస్కృతులను, మన భాషా వైశిష్టం వంటి విషయాలను పిల్లలకు తెలియాలంటే వీటిని నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాకపోతే రోజువారి పాఠ్యాంశాలతోపాటు వీటిని రూపొందించడం జరిగిందని తెలిపినారు కానీ, అది ఎంత మాత్రం సరిపోదు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలల్లో, ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఈ సాంప్రదాయక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాలను పటిష్టం చేయడానికి, వీటిలో చదువుకుంటున్న విద్యార్థినులకు మెరుగైన విద్యను అందించడానికి, మౌలిక వసతులను పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా- వేసవి కాలంలో learning enhancement programme అనే ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని దీనిలో టేకప్ చేస్తున్నాం. వేసవి కాలంలో పిల్లలకు లెక్కలు, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ వీటితోపాటు బుక్ రీడింగ్, క్రాఫ్ట్, డ్రాయింగ్, మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ ఇప్పించే ప్రయత్నం జరుగుతున్నది. ఈ సంవత్సరం వచ్చే వేసవిలో కస్తూర్బా గాంధీ విద్యాలయాలలోని విద్యార్థినులకు 'సమ్మర్ సమురాయ్' అనే కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నది. పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తిని, అభివృద్ధి చేయడానికి ఒక పిఇటి ఉపాధ్యాయుడిని నియమించడం జరిగింది. ఆ పిఇటి ఉపాధ్యాయులు గేమ్స్ మరియు స్పోర్ట్స్‌ని పెంపొందించే ప్రయత్నం చేస్తారు.

గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా KGBVలు వాస్తవంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో Centrally sponsored scheme క్రింద పని చేస్తున్నాయి. వారు చెప్పినట్లుగా 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు మాత్రమే Government of India తన 60శాతం షేరును ఇస్తున్నది. 9వ మరియు 10వ తరగతులను మాత్రం రాష్ట్రప్రభుత్వమే నిర్వహిస్తుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 391 KGBVలు ఉండేవి. పరిపాలనా సౌలభ్యం కొరకు జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ మండలాలు ఏర్పాటు చేసుకున్న సందర్భంగా మన రాష్ట్రం నుండి 110 KGBVలను అదనంగా కొత్తగా ఏర్పడిన మండలాల్లో కావాలని అడగడం జరిగింది. అయితే Government of India 84 KGBVలు మొదటి విడతలో మంజూరు చేయడం జరిగింది. మొత్తంగా ఈనాడు మన రాష్ట్రంలో(పాతవి మరియు కొత్తవి) 475 KGBVలు పనిచేస్తున్నాయి. ఇందులో దాదాపు రూ. 78,346 మంది ఆడపిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు. వీటి మీద ప్రతి సంవత్సరానికి దాదాపు రూ.350 కోట్లను ఖర్చు పెడుతున్నాం.

ఆడపిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకొని సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఈ విద్యాలయాల్లో ఫర్నీచర్ ఉండేది కాదు. ఈనాడు అన్ని KGBVల్లో ఫర్నీచర్ మరియు కాంపౌడ్ వాల్స్, ఆర్.ఓ. ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. పాత వంట సామానులకు బదులుగా కొత్త వంట పాత్రల్ని అందించడం జరిగింది. వీటితోపాటు ట్రంక్ బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, అన్ని KGBVల్లో ఉన్న విద్యార్థినులకు ఉలెన్ బ్లాంకెట్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. సివిల్ మెయింటనెన్స్ కోసం ప్రతి KGBVకి ఒక లక్ష రూపాయలను కేటాయించడం జరిగింది.

గౌరవ శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా సిబ్బందికి గౌరవ భృతిని Government of India పిఏబిలో నిర్ధారించిన విధంగా ఇవ్వడం జరుగుతోంది. ఈ సంవత్సరం మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారి అనుమతితో KGBVల్లో పిఏబి Approved లిస్ట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి స్పెషల్ ఆఫీసర్స్‌కి రూ.25,000/-, సిఆర్‌టిలకు రూ.15,000/- నుండి రూ.20,000/-, ఎకౌంటెంటుకు రూ.10,000/- నుండి రూ.11,000/-, ఎయన్ఎమ్‌లకు రూ.9,000/- నుండి రూ.11,000/- పిఇటిలకు రూ.11,000/- నుండి రూ.12,000/- పిఏబి ప్రకారం రెమ్యూనరేషన్ పెరగడం జరిగింది. చలి తీవ్రంగా ఉంది కాబట్టి, ఆడపిల్లలు ఇబ్బంది పడకుండా ఉండటం కోసం అధికారులతో చర్చించి వేడినీటి సౌకర్యం కల్పించాలనే నిర్ణయం ఈ రోజే తీసుకోవడం జరిగింది.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌:-** వేసవి శిబిరాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కానీ వాటికి సంబంధించి నేను కోరేదేమంటే క్రాఫ్ట్, సంగీతం, డ్రాయింగ్ వంటి కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వడానికి ఉపాధ్యాయులు కావాలి. అటువంటి ఉపాధ్యాయుల నియామకం గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? గత 3, 4 సంవత్సరాల నుండి ఆ విద్యాలయాల్లో ఎటువంటి సౌకర్యాలు లేవు. ఈనాడు మంచి సదుపాయాలు కల్పిస్తున్నారు. వేడినీటి సౌకర్యం గురించి కూడా ఇప్పుడే విద్యాశాఖ మంత్రిగారు తెలిపారు. అదే విధంగా ఈ టీచర్స్ నియామకం గురించి కూడా ఆలోచించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రిగారు ఇప్పుడే KGBVల్లో ఉండే సౌకర్యాలు, సిబ్బంది జీతాల గురించి సవివరంగా తెలియజేశారు. కస్తూర్బా పాఠశాల్లో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుంది మంచి ఫలితాలు వస్తాయి అనే నమ్మకం కలిగించేటట్లుగా ఫలితాలు ఉంటున్నాయా చెప్పవలసిందింగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** సభ్యులు శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ గారు అడిగినట్లుగా క్రాఫ్ట్ మరియు ఒకేషనల్ టీచర్స్ KGBVల్లో ఉన్నారు. ఇవి కాకుండా వారికి అదనంగా కరికులర్ యాక్టివిటీస్ చేపట్టడానికి వీలుగా టీచర్ ఉంటే బాగుంటుందని అన్నారు. వచ్చే వేసవిలో ఏప్రిల్, మే రెండు నెలలకు సంబంధించిన KGBVల్లో చదువుతున్న పిల్లలందరికి కుడా వారి అచీవ్‌మెంట్ లెవల్స్, స్టాండర్డ్స్ పెరగాలనే ఉద్దేశంతో ఒక కార్యక్రమాన్ని తీసుకోబోతున్నాము. దానికి తోడుగా కరికులర్ యాక్టివిటీస్ పెట్టాలనే ఆలోచన కూడా చేస్తున్నాము. వాటి వివరాలను పరిశీలించి KGBVల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చే విధంగా అన్ని రకాల కార్యక్రమాలను, సౌకర్యాలను చేపడతామని తెలియజేస్తున్నాము.

సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా KGBVల్లో ఉన్న విద్యార్థినులకు మెరుగైన విద్య లభిస్తున్నది. ఫలితాలు కూడా బాగా వస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ విద్యాలయాల్లో చదువుకునే పిల్లలందరూ పేదవిద్యార్థులు, school dropouts, unenrolled children, అనాథలు, తల్లి లేక తండ్రి మాత్రమే కలిగిన పిల్లలు ఎక్కువగా ఉంటారు. ఆ పిల్లలు గత సంవత్సరం 10వ తరగతిలో 84శాతం పాస్ ఫలితాలను సాధించారు. ఇప్పుడు గత సంవత్సరం కంటే ఇంకా ఎక్కువ ఫలితాలు సాధిస్తారనే నమ్మకం ఉంది. తెలంగాణ ప్రభుత్వం KGBV పైన ప్రత్యేకించి ఇవి ఆడపిల్లలు చదువుకుంటున్న పాఠశాలలు కాబట్టి, ప్రత్యేక శ్రద్ధతో అన్ని వసతులు, భద్రత విషయంలో మరియు విద్యా ప్రమాణాల విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

### జి.హెచ్.ఎం.సి. పరిధిలో ఆటో మీటర్ల ట్యాంపరింగ్

ప్రశ్న నెం. 2265(132)

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.,:- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాద్ జంట నగరాలలోని కొందరు ఆటో

డ్రైవర్లు మీటర్లను ట్యాంపరింగు చేసి, ప్రజలను దోపిడి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, తప్పు చేస్తే ఇట్టి ఆటోడ్రైవర్లపై నమోద యిన కేసుల సంఖ్య ఎంత;

(ఇ) సదరు ట్యాంపరింగును అరికట్టేందుకు ఏదేని యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడమయిందా;

(ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ పి.మహేందర్ రెడ్డి):– (అ) హైదరాబాద్ జంట నగరాలలో చాలా తక్కువ సంఖ్యలో ఆటోరిక్షాడ్రైవర్లు ఆటో రిక్షా మీటర్లు ట్యాంప రింగుకు పాల్పడుతున్నారు.

(ఆ) ఆటోరిక్షాలలో మీటర్ల ట్యాంపరింగుకు పాల్పడినందుకు 2-6-2014 తేదీ నుండి 7-10-2017 తేదీ వరకు రవాణా శాఖ 1120 కేసులను నమోదు చేసింది.

(ఇ) అవునండీ.

(ఈ) ఆటోమీటర్ల ట్యాంపరింగు, ఇతర నేరాలను అరికట్టడానికి ట్రాఫిక్ పోలీసులతో బృంద తనిఖీలను నిర్వహించడమవుతున్నది. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ల వద్ద ఆటో రిక్షాల ఖచ్చితమైన తనిఖీని నియతకాలికంగా నిర్వహించడమవుతుంది. ప్రతి సంవత్సరం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీచేసే సమయంలో ఆటోరిక్షా మీటర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడమవుతున్నది.

10.20 ఉ. **శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానికసంస్థలు – హైదరాబాద్):–** అధ్యక్షా, జంట నగరాలలో దాదాపు ఒక లక్షవరకు ఆటోలు నడుస్తున్నాయి. మంత్రిగారు సమాధానం చెబుతూ negligible number of auto drivers are resorting to tampering of auto rickshaw meters అని చెప్పారు. It is far from truth. చాలా మటుకు ఆటో డ్రైవర్లు మీటర్ల ట్యాంపరింగ్ చేస్తున్నారు. మన దగ్గర లక్ష ఆటోలు ఉంటే, కేవలం రెండు మాత్రమే తనిఖీ కేంద్రాలు ఉన్నాయి. అక్కడ సిబ్బంది కూడా చాలా తక్కువగా ఉన్నారు. మరో పక్క మీటర్ ట్యాంపరింగ్ ఎక్కువగా జరుగుతున్నది. ఈ ట్యాంపరింగ్ ఏ విధంగా చేస్తున్నారంటే, డిజిటల్ మీటర్లు ఉన్నప్పటికీ, దానికి సీల్ ఉన్నప్పటికీ, అడిషనల్ కెపాసిటర్ పెట్టి, దానిని హారన్‌కు కనెక్షన్ ఇచ్చి, బ్లింకర్‌కు కనెక్షన్ ఇచ్చి, ప్రజలను దోచుకుంటున్నారు. వాళ్లు హారన్ ఎంత ఎక్కువ ఉపయోగిస్తే, మీటర్ అంత వేగంగా తిరుగుతుంది. అందుకేవాళ్లు అవసరం లేకున్నా హారన్ కొట్టుకుంటూపోయి, మీటర్‌ను పెంచుతుంటారు. ఇది ఈ మధ్య కొత్త టెక్నిక్‌గా వాడుతున్నారు. దానివలన మనం ఇక్కడ నుంచి ఆబిడ్స్‌కు వెళ్లాలంటే యాభై రూపాయలు అయ్యే మీటరు, వంద రూపాయలు చూపెడుతుంది. ఈ విధంగా ట్యాంపరింగ్ అంతా జరుగుతా ఉంది.

మరి అదే విధంగా మొదట 1.6 కి.మీ. ఎంత ధర నిర్ణయించారు? తరువాత అడిషనల్ డిస్టెన్సుకి ఎంత చార్జి చేస్తున్నారు? అదే విధంగా రోజూ 200 నుండి 500వరకు ఆటోల చెకింగ్ జరుగుతూ ఉంటుంది. అందుకు కేవలం 8మంది ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారు. ఈ చెకింగ్ అనేది ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు చేస్తుందా, లేక లీగల్ మెటరాలజీ వాళ్లు చేస్తారా తెలుపవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, సభ్యులు శ్రీ ప్రభాకర్‌గారు చాలా వివరాలు అడిగారు. నేను అదనంగా కొన్ని విషయాలు చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

1973–74లో నేను కాలేజీలో చదువుకునేటప్పుడు ఆటో డ్రైవర్లకు యూనిఫాం, బ్యాడ్జ్ వంటివి వేసుకుని, కరెక్టు మీటర్‌తో నడిపేవారు. ఇప్పుడు ఏ ఆటో చూసినా డ్రైవర్‌కి అటు పక్క, ఇటు పక్క ప్యాసింజర్స్‌ని ఎక్కించుకుని, ట్రిప్పులు కొడుతుంటారు. ఇది మెయిన్ సిటీలో జరుగుతున్న విషయం. జిల్లాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. డిజిటల్ మీటర్లను కూడా ట్యాంపరింగ్ చేస్తున్నారు. అలాగే ఆటోలు ఆటో స్టాండ్‌లో ఉండవు. మరెక్కడో ఉంటాయి. ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తుంటారు. కాబట్టి అన్ని శాఖలు కలిసి, వారిని రెగ్యులేట్ చెయ్యండి. ఆటోలకు క్యూ సిస్టం లేదు. ఎయిర్ పోర్టు వంటి చోట్ల ఒక ట్యాక్సీ వెళితే, ఆ స్థానంలో మరొక ఆటో వచ్చి, ఆగే విధంగా ఏర్పాటు చెయ్యాలి. దాని వలన ఒక క్రమ శిక్షణ ఏర్పడి, ఎవరికీ ఇబ్బంది ఉండదు. అలాంటి ఏర్పాటు లేకపోవడం వలన ఆటోలు బార్గెయినింగ్ చేస్తున్నారు. అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్ల దగ్గర అమలులో ఉన్నట్లు, ఆటోలు క్యూలో ఆగి ఉండే విధానాన్ని ప్రవేశపెట్టాలి. అలాగే బస్టాండ్లలో పరిశుభ్రత మెయిన్‌టెయిన్ చేయడం లేదు. ఎక్కడ చూసినా దుమ్ము,ధూళి. అవసరమైన సిబ్బందిని పెట్టి, బస్టాండ్లను ప్రతిరోజూ శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు సంస్థలకు ఈ బాధ్యతను అప్పగించి,

బస్టాండ్లలో హైజెనిక్ వాతావరణం ఉండే విధంగా చూడవలసిందని కోరుతున్నాను.

**శ్రీ టి. సంతోష్ కుమార్ (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, సిటీలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే, కరీంనగర్ వంటి చోట్ల గ్రామాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కూలీలు గ్రూప్‌గా ఒక ఆటోను మాట్లాడుకుని, ఒక్కొక్క ఆటోలో 15 నుండి 20మంది వరకు వెళుతుంటారు. కాంట్రాక్ట్ బేసిస్‌లో మాట్లాడుకుంటారు. ఉదయం పూట వారిని పనిచేసే చోట దించి, మళ్లీ సాయంత్రం వచ్చి, వారిని పికప్ చేసుకుని, వారి గ్రామంలో దింపుతుంటారు. కూలీలకు న్యాయం జరుగుతుందా, అన్యాయం జరుగుతుందా అన్నది పక్కన పెడితే, ఏదన్నా ప్రమాదం జరిగితే పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుంది. కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, ట్యాంపరింగ్ పై తూనికలు, కొలతల శాఖ ద్వారా తరచూ తనిఖీలు చేయిస్తున్నాము. అలాగే సభ్యులు శ్రీ ప్రభాకర్‌గారు సిబ్బంది కొరత ఉందని చెప్పారు. సిబ్బందిని తగినంత నియమించి, ఆటోల మీద నియంత్రణ పెడతామని మనవి చేస్తున్నాను. అదే విధంగా అవసరమైనంత సిబ్బందిని నియమిస్తాము.

అదే విధంగా గౌరవ షబ్బీర్ అలీగారు ఆటోల్లో ఓవర్‌లోడ్ జరుగుతున్నదని చెప్పారు. డ్రైవర్‌కి లెఫ్ట్ సైడ్, రైట్ సైడ్ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నట్లు చెప్పారు. ఆటోలకు క్యూ సిస్టం ప్రవేశపెట్టాలని కూడా సూచించారు. ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. ఇప్పటికే మేము ముంబయికి వెళ్లి, అక్కడ బస్సులు, ఆటోలు నడుస్తున్న విధానాలను అధ్యయనం చేశాము. నాతోపాటు గౌరవ హోం మంత్రిగారు కూడా వచ్చారు. అక్కడ సిస్టం చాలా బాగుంది. మన దగ్గర కూడా ఆ విధానాన్ని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటాము. అదే విధంగా ట్రాఫిక్ పోలీసులతో ఆటోల తనిఖీలు జరిపిస్తాము. యూనిఫాంలు, బ్యాడ్జీలు ధరించని డ్రైవర్ల మీద చర్యలు తీసుకుంటాము.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు:–** అధ్యక్షా, నగరంలో ఇప్పుడు తిరుగుతున్న సగం ఆటోలకు ఫిట్‌నెస్ లేదు. కాని ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు మాత్రం వారికి విచ్చలవిడిగా ఇచ్చేస్తున్నారు. బ్రోకర్లు డబ్బులు తీసుకుని, వారికి సర్టిఫికెట్లు ఇప్పిస్తున్నారు. ఏ మాత్రం నడిచే పరిస్థితిలో లేని ఆటోలు, విపరీతంగా పొల్యూషన్ క్రియేట్ చేసే ఆటోలు ఎక్కువగా తిరుగుతున్నాయి.

మరొక అంశం ఏమిటంటే ఆటో డ్రైవర్లు చాలా మిస్ బిహేవ్ చేస్తున్నారు. ఈ మధ్య నాకూ అలాంటి అనుభవం ఎదురైంది. ఒక ఆటోవాడు మిస్ బిహేవ్ చేస్తే, నేను ఆ ఆటో నెంబర్ తీసుకుని, సైట్‌లో చూస్తే, ఆ నెంబరు ఆటోది కాదు, టూ వీలర్‌దని తెలిసింది. టూ వీలర్ నెంబర్‌తో ఆటో తిరుగుతున్నది. ఇటువంటి వాటిపైన ఏమి చర్య తీసుకుంటున్నారని మంత్రిగారిని అడుగుతున్నాను. రిజిస్ట్రేషన్‌కి, వెహికల్‌కు సంబంధమే లేదు. ముఖ్యంగా ఫిట్‌నెస్ విషయంలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, ఆటోలకు ఫిట్‌నెస్ ఇచ్చే విషయంలో తేడాలు వస్తే, చర్యలు తీసుకుంటాము. సభ్యులు శ్రీ ప్రభాకర్‌గారు చెప్పినట్లు రిజిస్ట్రేషన్ విషయంలో అవకతవకలు జరిగినట్లు మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

## గ్రామ శివార్ల స్థాయి పెంపు

ప్రశ్ననెం.2530(133)

డా. ఆర్.భూపతిరెడ్డి., ఎం.ఎల్.సి.,:– గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు గల శివారు గ్రామాల సంఖ్య ఎంత;

(ఆ) 500 కంటే ఎక్కువ జనాభా గల గ్రామాలను గ్రామ పంచాయతీలుగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఈ) ఎప్పటిలోగా ప్రక్రియను పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణా రావు):– (అ) 15,233

(ఆ) అవునండీ.

(ఇ) దీనిని పరిశీలించడమవుతుంది.

(ఈ) ప్రక్రియ పురోగతిలో ఉన్నది.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, మన రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్య కన్నా, శివారు గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ శివారు గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చమని చాలా రోజులుగా ప్రజలు కోరుతున్నారు. మనకు మొత్తం 15,233 శివారు గ్రామాలు ఉన్నాయి. ఈ సందర్భంగా నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే శివారు

గ్రామాల జనాభా 500 కన్నా ఎక్కువ ఉంటే, వాటిని గ్రామ పంచాయతీలుగా మారుస్తున్నారా, అంటే అవున్నారు. అంటే దీనికి 500 జనాభానే ప్రాతిపదికనా, లేక ఇంకేమన్నా షరతులు ఉన్నాయా? దాని గురించి కూడా స్పష్టత ఇవ్వవలసి ఉంది.

రెండవది లంబాడీ తండాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా గ్రామ పంచాయతీలుగా మారుస్తునామా? దాని గురించి కూడా మంత్రిగారిని వివరించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామ పంచాయతీలను బలోపేతం చెయ్యాలి, గ్రామీణ ప్రాంత ప్రజల ఇబ్బందులను తొలగించే ఉద్దేశ్యంతో సమూలంగా ప్రక్షాళన చేసే విధంగా చట్టం తీసుకువస్తున్నాము. ప్రస్తుతం మనకు మొత్తం 8654 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆవాసాలు 23,917. ఇందులో ఎస్టీ ఆవాసాలు 5040 ఉన్నాయి. గతంలో ఉన్నటువంటి చట్టం ప్రకారం 3కి.మీ. దూరం వరకు, 1000జనాభా ఉండి, ఆ గ్రామ పంచాయతీ సెల్ఫ్ రెవెన్యూ రూ.1500 ఉన్నట్లయితే, ఆ ప్రకారం గ్రామ పంచాయతీ చెయ్యడం జరిగింది.

ఇప్పుడు ప్రజలు దూరంగా ఉన్న పంచాయతీ కార్యాలయాలకు పనుల నిమిత్తం వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి, ఆ నాడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో, ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన ప్రకారంగా 500జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని చెప్పిన దానికి అనుగుణంగా, ప్రభుత్వం ప్రతిపాదనలు తెప్పించుకోవడం జరిగింది. ఈ 500జనాభా ఉన్న తండాలు మొత్తం 876 ఉన్నాయి. జనాభా 500కంటే తక్కువ జనాభా ఉన్న తండాలను కలిపి, క్లస్టర్లుగా చేస్తూ మొత్తం 831తండాలను గుర్తించడం జరిగింది. వీటిని కూడా గ్రామపంచాయతీలుగా చేసే ఏర్పాటు చేస్తున్నాము. దీని విషయమై జిల్లాల నుండి మరికొంత సమాచారం రావలసి ఉంది.

ఈ తండాలనే కాకుండా, general villages మరియు habitations ఏవైతే ఉన్నాయో వాటిని కూడా 500 జనాభా గాని, అంతకంటే ఎక్కువగానీ ఉన్నట్లయితే, upto 2 kms. అంటే ఒకటిన్నర కిలోమీటర్లు దాటిన వాటిని 2కి.మీ.గా పరిగణిస్తూ వాటిని కూడా గ్రామ పంచాయతీలుగా చేసే కార్యక్రమం మొదలుపెడుతున్నాము. ఇవన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి.

మొత్తం మీద ప్రజలకు గ్రామ పంచాయతీ కార్యాలయాలు చేరువులో ఉండే విధంగా చూడటం అనేది ఒక కార్యక్రమం. రెండవది గ్రామ పంచాయతీల వ్యవస్థనే బలోపేతం చెయ్యాలి, పరిపాలన విషయంలోగాని, నిధులు, విధులు అలాగే బాధ్యతలను కూడా పూర్తి సమర్థవంతంగా ఉండేలా చేయడం కోసం యావత్ భారతదేశంలో అమలులో ఉన్న పంచాయతీల విధానాన్ని పరిశీలన చేస్తున్నాము. అలాగే ప్రపంచంలో కూడా Local bodies functioning ఏ విధంగా ఉంది అనే విషయాన్ని కూడా అధ్యయనం చేస్తున్నాము. ఇందుకోసం ఒక అధికారుల బృందాన్ని ఇతర దేశాలకు పంపడం జరిగింది. ఇది పూర్తిగా వచ్చిన తరువాత, టోటల్‌గా ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చి, ఆ చట్టం ద్వారా గతంలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా యావత్ భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా నైతే ఇతర అంశాలలో ఆదర్శంగా నిలిచిందో, ఈ గ్రామ పంచాయతీల వ్యవస్థను కూడా అదే విధంగా ఆదర్శంగా నిలిపేవిధంగా రూపొందిస్తున్నాము.

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానికసంస్థలు – ఖమ్మం):-** అధ్యక్షా, గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీలను గిరిజనులకే రిజర్వేషన్ చేస్తున్నారు. తరువాత జనరల్ ఏరియాలో కూడా అస్సలు ఎస్టీలు లేని చోట కూడా వారికి రిజర్వేషన్ కల్పించినప్పటికీ, ఆ ఊరిలో ఒక్క ఎస్టీ కుటుంబం కూడా ఉండడం లేదు. అందుకని అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ చెయ్యాలి తప్ప, ఆ ఊరిలో లేనటువంటి వారికి రిజర్వేషన్ కల్పిస్తే లాభం ఉండదు.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్:-** అధ్యక్షా, తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే గౌరవ ముఖ్యమంత్రిగారు లంబాడి తండాలను, hamlet villagesను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా, వారి పరిపాలన వారు చేసుకుని, అభివృద్ధి చేసుకోవడానికి ఈ విధానం ఎంతో తోడ్పడుతుంది. మంత్రిగారు చెప్పిన ప్రకారం 2011వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచింది కాబట్టి ఈ మధ్యకాలంలో తండాలలో జనాభా ఎంతో పెరిగి ఉంటుంది, లేటెస్ట్ జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుందా? అలాగే గ్రామపంచాయతీకి దగ్గరగా కొన్ని తండాలు ఉంటాయి. అలాంటి తండాలు గ్రామ పంచాయతీలు కాకుండా పోయే

అవకాశం ఉంటుంది. ఇటువంటి విషయాలను ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, కొత్తగా పెద్ద ప్రక్రియను చేపడుతున్న సందర్భంగా మంత్రిగారికి నేను రెండు,మూడు విషయాలు సూచించదలచుకున్నాను.

ఒకటి –ఇప్పుడే బలసాని లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు మా మండలంలో కూడా ఒక గ్రామాన్ని ఎస్సీగా డిక్లేర్ చేశారు. కాని అక్కడ ఎస్సీలు లేక, ఎవరూ నామినేషన్ వెయ్యలేదు. గత ఐదు సంవత్సరాలుగా అది un-representedగా మిగిలిపోతున్నది. కాబట్టి ఈ ప్రక్రియను చేపట్టేటప్పుడు తగిన జాగ్రత్త తీసుకోవలసి ఉంది.

రెండు– ఒక గ్రామం ఉందంటే సగం ఒక పంచాయతీలో, మరొక సగం ఇంకొక గ్రామ పంచాయతీలో పెట్టారు. పంచాయతీ ఏ గ్రామంతో కలిసి ఉందో, దానికే పరిమితం చేయవలసి ఉంది. ఈ సారి రిజర్వేషన్ చేసేటప్పుడు ఖచ్చితంగా తగు జాగ్రత్తలతో ఆదేశాలు జారీచేయాలని నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:** అధ్యక్షా, తమరి ద్వారా కొన్ని సూచనలు ప్రభుత్వానికి ఇవ్వదలచుకున్నాను. అదనంగా 15,233 గ్రామ పంచాయతీలు చెయ్యాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అలాగే 500జనాభా కలిగి ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా చెయ్యాలను కుంటున్నట్లు తెలిపారు. దానికేం తప్పు లేదు. కాని ఒకటి ఆలోచించాలి. దానికి కావలసిన డబ్బు ఎలా అందిస్తారు? ఫైనాన్షియల్ సపోర్టు లేకపోతే ఆ గ్రామ పంచాయతీ ఎట్లా నడుస్తుంది? కరెంటు బిల్లులకు, సఫాయి సిబ్బంది జీతాలకు డబ్బులు ఎక్కడనుంచి తీసుకువస్తారు?ఈ రోజు గ్రామ పంచాయతీ కార్యాలయాల కరెంటు బిల్లుల కొరకే కేంద్ర ప్రభుత్వం 14th ఫైనాన్స్ కమీషన్ క్రింద ఇచ్చిన డబ్బులనే వాడుకుంటున్నారు.గత మూడు సంవత్సరాల నుండి అదే జరుగుతున్నది. గతంలో అలా జరగలేదు. అందుకని గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు ఎలా సమకూరుస్తారు? దానికి గ్యారెంటీ ఇవ్వండి.

తండాలను గ్రామ పంచాయతీలుగా చేసినప్పుడు అవి నిలదొక్కుకునే వరకు వాటికి ప్రభుత్వం ఇంత డబ్బుని ఇస్తుంది అని చెప్పండి. డబ్బులు లేకపోతే వారు పనులు చేయలేరు. ఒకగ్రామ పంచాయతీ రెండు,మూడు గ్రామలకు విస్తరించి ఉంది కాబట్టి అనుభవం ఉన్న వాళ్లతో ఒక కమిటీ వేసి, గ్రామ పంచాయతీలను రీ ఆర్గనైజేషన్ చేయించండి. రాష్ట్ర వ్యాప్తంగా అటువంటి గ్రామ పంచాయతీలు ఎన్ని ఉన్నాయో, వాటిని పరిశీలించి, సమగ్రంగా అధ్యయనం చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్):–** అధ్యక్షా, లంబాడి తండాలు, గిరిజన గూడాలు గ్రామానికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంగా ఉంటాయి. కాని గతంలో ఎన్నికలు వచ్చినప్పుడే తండాలు గుర్తుకువచ్చేవి.

**మిస్టర్ ఛైర్మన్:–** మీకు ఏం కావాలో అదే అడగండి. సమయం దృష్టిలో పెట్టుకుని, సభ్యులు మాట్లాడాలి.

**శ్రీ సబావత్ రాములు నాయక్:–** సార్, అదే అడుగుతున్నాను. ఎస్టీ ఓట్లతో రాజ్యంలోకి వచ్చినప్పుడు, దాని గురించి ఎందుకు చెప్పకూడదు? ఎన్ని రోజులలో ఈ తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తారు? వాటి సంఖ్య ఎంత అని మంత్రివర్యులను తమరి ద్వారా అడుగుతున్నాను.

10.40 ఉ. **శ్రీ జూపల్లి కృష్ణారావు:** అధ్యక్షా, గౌరవ సభ్యులు బలసాని లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పెట్టినా అక్కడ ఆ సభ్యులే లేని కారణంగా, అసలు నామినేషనే వేయలేదు కాబట్టి, ఆ ప్రపోర్షన్‌లో లేని కారణంగా న్యాయం జరగలేదని ప్రస్తావించడం జరిగింది. అలాగే గౌరవ సభ్యులు గంగాధర్ గౌడ్‌గారు మాట్లాడుతూ, 2011 జనాభా ఆధారంగా గాకుండా ప్రస్తుత జనాభా ప్రకారం తీసుకుంటే బాగుంటుందనే సూచన చేశారు. కొత్తగా రూపొందిస్తున్న చట్టంలో, గ్రామాలవారీగా ఉన్న జనాభా ఏమిటో మొత్తం సమగ్ర సమాచారం తెప్పించుకొని, ఈ ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా చేసే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు యాదవరెడ్డి గారు మాట్లాడుతూ, ఎస్సీ జనాభా గురించి చెప్పారు. ఒక గ్రామం ఉంటే దాంట్లో కొంత భాగాన్ని ఒక పంచాయతీలో, మిగిలిన భాగాన్ని మరొక పంచాయతీలో కలుపుతున్నారన్నారు. వాటిని సమగ్రంగా పరిశీలించడం కోసం ఒక కమిటీని వేశాం, ఆ కమిటీ స్టడీ చేస్తోంది. గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను సమగ్రంగా పరిశీలన చేసి, ఈ అంశాలలో ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బంది గాకుండా కార్యక్రమాలు చేస్తాం.

గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, కొత్తగా 15వేల గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లుగా చెప్పారు. అది కరెక్టు కాదు. 15 వేల కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం లేదు. సుమారుగా subject to correction, నాలుగు వేలు కావచ్చని అనుకుంటున్నాం. But it is not the final figure. ఎందుకంటే అది ప్రాసెస్‌లో ఉంది. కలెక్టర్ల ద్వారా, ఇతర మార్గాల ద్వారా సమాచారం తెప్పిస్తున్నాం. అది ఫైనల్ కాదు కాబట్టి, అవసరాన్ని బట్టి 500 జనాబా ఉన్న వాటిని, ఎక్కువ తండాలుంటే క్లస్టర్ చేసే కార్యక్రమం, ఇతర ఆవాసాలు, upto 2km / more than 1.5km ఉంటే వాటిని గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తాం.

ఇవన్నీ చేస్తున్నారు, మరి నిధులు సంగతేంటని అడిగారు. నిధుల గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. వచ్చే బడ్జెటులో సమగ్రంగా కొత్త చట్టాన్ని రూపొందించి, నిధులు కూడా బడ్జెటులో కేటాయించి, నిధులు, విధులు, బాధ్యతలు పాటించే విధంగా వాటిని పరిపుష్టం చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. మహాత్మాగాంధీ గారు గ్రామ స్వరాజ్యం కోసం కలలు కన్న 70 సంవత్సరాల తర్వాత కూడా ఈనాడు గ్రామాల పరిస్థితి భయంకరంగా ఉంది. ఈ వాతావరణాన్ని రూపుమాపాలని, మహాత్మాగాంధీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకరావాలనే ఆలోచనతో, గ్రామాలకు కనీస అవసరాలు తీర్చే కార్యక్రమానికి గ్రామ పంచాయతీలే కాకుండా ప్రభుత్వం కూడా నిధులు కేటాయిస్తోంది. పూర్తిగా స్వచ్ఛ గ్రామాలు చేయాలని, కొత్త చట్టం రూపొందిస్తున్నాం. నిధులు, విధులు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. 14వ ఆర్థిక సంఘం ఇస్తున్న మొత్తాలలో కరెంటు బిల్లును కట్ చేస్తున్నారని చెప్పారు. అది కరెక్టు కాదు. సెంట్రలైజ్డ్ సిస్టంలో ఎక్కడా కూడా అలా లేదు. గ్రామ పంచాయతీల బదులు వాళ్లే ఆనిధులు ఖర్చు పెట్టే విధంగా, ఆ బిల్లులను పే చేసే బాధ్యత వాళ్ల మీదే ఉంది కాబట్టి ఆవిధంగా చేస్తున్నారు. ప్రభుత్వం వాళ్ల విషయంలో ఎక్కడా కూడా ఎన్‌క్రోచ్ కావడం లేదు. రాములు నాయక్ గారు తండాలు, మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం గురించి ప్రస్తావించారు. వారు చేసిన సలహాలను ఈ కొత్త చట్టంలో పొందుపరచడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రశ్న నెం.2460 ను వాయిదా వేయడం జరిగింది. ప్రశ్న నెం.2510.

## తెలుగు భాషాభివృద్ధి

ప్రశ్న నెం.2510(134)

సర్వశ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు, బలసాని లక్ష్మీనారాయణ, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్య) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో తెలుగు భాష, సంస్కృతి, రంగస్థల కళలు, లలిత కళలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా;

(ఆ) అయితే ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి(విద్య) (శ్రీ కడియం శ్రీహరి):– (అ&ఆ) సాంప్రదాయ సాంస్కృతిక విలువలు, వివిధ కళా రూపాలను రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో శాశ్వత పాఠ్యాంశం, ఉప పాఠ్యాంశాలుగా చేర్చడం.

రాష్ట్ర సిలబస్‌లో తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి సంబంధించి, ప్రభుత్వ/ఎయిడెడ్/స్థానిక సంస్థలు/ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో తెలుగును ప్రథమ భాష లేదా ద్వితీయ భాషగా బోధించడం.

రాష్ట్రంలోని సిబిఎస్ఇ/ఐసిఎస్ఇ/ఐ.బి. పాఠశాలల్లోను జూనియర్ కళాశాలల్లోను తెలుగు భాషాభివృద్ధిని పరిశీలించడానికి 31.10.2017 తేదీగల పాఠశాల విద్యా (ప్రోగ్రాం .II ) శాఖ జీఓఆర్‌టి నెం.213 ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేయడమయింది. ఇది పురోగతిలో ఉంది.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్:–** అధ్యక్షా, వచ్చే నెలలో హైదరాబాదు మహానగరంలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించబోతున్నాం, ఆ అదృష్టం, మంచి అవకాశం మనకి దక్కింది. మనం చదువుకుంటున్న రోజుల్లో చూశాం. గ్రామాలలో జానపద కళలు, రంగస్థల కళ ఎంతో విరాజిల్లుతున్న పరిస్థితి ఉండేది. కానీ లక్షలాది మంది జానపద కళాకారులు, రంగస్థల నటులు నేడు నిరాశ్రయులు అవుతున్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జానపద, రంగస్థల నటులకు కొంత మేరకు ఉద్యోగాలు కల్పించింది. సాహిత్యం, సంగీతం, జానపద కళలు,రంగస్థలం కళ మొదలైన వాటికి సంబంధించి ఏదైనా అకాడమీని ఏర్పాటు చేసే

ఆలోచన ప్రభుత్వానికి ఉందా? తెలుగు భాషను కాలేజీ స్థాయి వరకు నిర్బంధం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా పేపర్లలో కూడా చూశాం. ఇప్పుడు గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు కూడా ఆ విషయాన్ని చెప్పారు. నేను ప్రస్తావించిన కళలకు చాలా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. కళల మీద ఆధారడిన వాళ్లు నిరాశ్రయులవుతున్నారు కాబట్టి , ప్రభుత్వం ఆ కళలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రత్యేక బడ్జెటును పెట్టి వాళ్లను ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లుః–** అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ డెప్యూటీ సియం గారిని అడుగుతున్నాను. తెలుగు భాషను అన్నింటిలో కంపల్సరీ చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేసింది, చాలా సంతోషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మన ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలుగు భాషకి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి దాంట్లో తెలుగును ఇన్వాల్వ్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన దగ్గర ఇంటర్నేషనల్ స్కూల్స్ ఉన్నాయి, కార్పోరేటు స్కూల్స్ ఉన్నాయి. వీటిల్లో అసలు తెలుగే చెప్పడం లేదు. అటువంటి చోట్ల తప్పనిసరిగా తెలుగును బోధించేలా ప్రభుత్వపరంగా మనం ఏమైనా చర్యలు చేపడుతున్నామా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ)ః–** అధ్యక్షా, తెలుగును ఖచ్చితంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఒక పాలసీని తీసుకున్నారు. వచ్చే మాసంలో ప్రపంచ తెలుగు మహాసభలు కూడా నగరంలో నిర్వహించబోతున్నారు, చాలా సంతోషం. 8వ తరగతి వరకు త్రిభాషా సూత్రం నేషనల్ పాలసీలో ఉంది. 9 మరియు 10 తరగతుల్లో రెండు భాషలు ఖచ్చితంగా ఉండాలని ఉంది. ఇంటర్మీడియేట్‌కి వచ్చిన తర్వాత ఒక భాష తీసుకోవాలని ప్రజెంట్ పాలసీలో ఉంది. ఇంటర్మీడియేట్‌లో సెకండ్ ల్యాంగ్వేజీగా తెలుగు కానీ, సంస్కృతం కానీ, ఫ్రెంచ్ భాష గానీ తీసుకోవచ్చు. అయితే పదో తరగతి వరకు తెలుగు రాని వాళ్లకు ఒక్కసారిగా ఇంటర్మీడియేట్‌లో తెలుగును కంపల్సరీ సబ్జెక్టు చేసినట్లయితే ఏమైనా ఇబ్బందులు వస్తాయా? ఒకవేళ ఇబ్బందులు వస్తే వాటిని ఎలా అధిగమిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం)ః–** అధ్యక్షా, తెలుగు భాషను ఇంటర్మీడియేట్ వరకు కంపల్సరీ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. ఇది చాలా మంచి నిర్ణయం. నేను కూడా ఇంటర్మీడియేట్ వరకు తెలుగు మీడియంలో చదువుకొని, హైదరాబాదుకి వచ్చి, మీ అందరి ఆశీర్వాదంతో డాక్టరేటు కూడా పొందాను. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు సంబంధించి అన్ని పార్టీలతో కలిపి ఒక స్టీరింగు కమిటీ ఏర్పాటు చేయండి. ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ ఈ విషయం గురించి రెవ్యూ మీటింగులో చెప్పినట్లున్నారు. ఈసందర్భంగా సాహిత్యపరంగా, భాషాపరంగా రూరల్ ట్యాలెంటును గుర్తించి ప్రోత్సహించాలి. ఏదేమైనా ఆ దిశలో అడుగులు వేస్తున్నందుకు, తెలుగు భాషాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ప్రపంచ తెలుగు మహాసభలను చాలా వైభవంగా డిసెంబరు 15 నుంచి 19 వరకు హైదరాబాదు మహానగరంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ ఏర్పాట్లకు సంబంధించి ముఖ్యమంత్రిగారే స్వయంగా ఇప్పటికే సమీక్షలు కూడా నిర్వహించారు. ఆ బాధ్యతను సాహిత్య అకాడమీకి అప్పజెప్పడం జరిగింది. 12, సెప్టెంబర్ నాడు జరిగిన సమీక్షా సమావేశంలో ఏర్పాట్లకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు తెలుగును తప్పనిసరి చేయడమే గాకుండా, తెలంగాణాలో చదువుకునే ప్రతి విద్యార్థి తెలుగును నేర్చుకోవాలనే విధానాన్ని రూపొందించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రకటనను దృష్టిలో పెట్టుకొని, విద్యాశాఖాపరంగా నేను కూడా ఒక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఇంతకు ముందు గౌరవ సభ్యులు తెలుగు భాషగురించి అనేక అంశాలు లేవనెత్తారు. పదో తరగతి వరకు తెలుగు చదువుకోని వారు ఇంటర్మీడియేట్‌లో ఎలా చదువుతారు, ఐదో తరగతి వరకు తెలుగు రాని వారు ఏడో తరగతిలో ఎలా చదువుతారు, లేకపోతే ఎనిమిదో తరగతిలో ఎలా చదువుతారనే సందేహాలను వ్యక్తం చేశారు. మేము అన్ని విషయాలను చర్చించాం. ఇంటర్నేషనల్ స్కూల్స్, కార్పోరేట్ స్కూల్స్‌లో తెలుగు ఒక సబెక్టుగా కంపల్సరీగా చేయాలంటే ఏరకమైన చర్యలు తీసుకోవాలి, దాని ప్రణాళిక ఎలా ఉండాలి,

అవసరమనుకుంటే ఇప్పటికే ఉన్న త్రిభాషా సూత్రాన్ని, ద్విభాషా సూత్రాన్ని ఏమైనా ప్రభుత్వం మార్పు చేయవలసిన అవసరం ఉంటుందా... వీటన్నింటినీ కూడా ఒకసారి అధ్యయనం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వాలని కోరుతూ ఒక కమిటీని ఏర్పాటు చేశాం. తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ యస్.వి. సత్యనారాయణగారు ఛైర్మన్‌గా, ఇంటర్మీడియేట్ బోర్డు కమిషనర్ అశోక్‌గార్ కన్వీనర్‌గా కమిటీని ఏర్పాటు చేశాం. ఆ కమిటీ ఇప్పటికే రెండు, మూడుసార్లు సమావేశమైంది. తెలుగు భాషపరిస్థితి ఎలా ఉందంటే – ఇంగ్లీషు భాష, ఇతర భాషలపై మోజు పెరిగింది. తెలుగు భాషను నేర్చుకునే వారి సంఖ్య తగ్గిపోతున్న క్రమంలో, తెలంగాణ రాష్ట్రంలో విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి తెలుగు నేర్చుకునే విధంగా ఈ సబ్జెక్టును కంపల్సరీ చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలుగు మీడియం నుంచి వచ్చిన విద్యార్థులకుండే తెలుగు వాచకం ఒక రకంగా ఉంటుంది, పదో తరగతి వరకు తెలుగు చదవకుండా ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్‌కి వచ్చిన వారికి తెలుగు వాచకం వేరేగా ఉంటుంది. వాళ్ల స్టాండర్డ్స్ వీళ్ల స్టాండర్డ్స్ సమానంగా ఉండవు. అవన్నీ కూడా వర్కవుట్ చేస్తున్నాం. వాటిని అధ్యయనం చేసిన తర్వాతే, 2018-19 విద్యాసంవత్సరం నుంచి తెలుగు భాషను తెలంగాణ రాష్ట్రంలో ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు కంపల్సరీగా చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:–** క్వశ్చన్ నెం.2417 ను మంత్రిగారు వచ్చిన తర్వాత టేకప్ చేయడం జరుగుతుంది. క్వశ్చన్ నెం. 2505, క్వశ్చన్ నెం. 2175 లను వాయిదా వేయడం జరిగింది.

## హైదరాబాదు – బీజాపూర్ జాతీయ రహదారిపై బైపాస్ రహదారులు వేయుట

ప్రశ్న నెం. 2490(136)

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి, ఎంఎల్‌సి:– గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు నుండి బీజాపూర్ వరకు జాతీయ రహదారి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందులో భాగంగా చేవెళ్ల, మొయినాబాదు, పరిగి, కొడంగల్ పట్టణాల చుట్టూ బైపాస్ రోడ్లను వేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయితే, భూసేకరణ ప్రక్రియను చేపట్టడమైనదా;

(ఈ) అయితే ఆ వివరాలేమిటి?

రోడ్లు మరియు భవనాల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) లేదండీ. హైదరాబాదు నుండి మన్నెగూడ(47 కి.మీ) వరకు మాత్రమే నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి ఎన్‌హెచ్‌ఎఐకు బదిలీ చేయడమయింది. మన్నెగూడ–రావులపల్లి (72.53 కి.మీ) విభాగాన్ని రెండు లేన్లుగా అభివృద్ధి చేయడమవుతున్నది.

(ఆ) ఎన్‌హెచ్–163లో హైదరాబాదు–మన్నెగూడ విభాగాన్ని నాలుగులేన్లుగా చేయడంలో భాగంగా చేవెళ్ల, మొయినాబాదు పట్టణాలలో మాత్రమే బైపాస్‌లను ప్రతిపాదించడమయింది.

(ఇ) అవునండీ.

(ఈ) భూసేకరణ ప్రక్రియను ప్రారంభించడమయింది. ఎన్‌హెచ్–163లో హైదరాబాదు – మన్నెగూడ విభాగం కోసం 1956, ఎన్‌హెచ్ చట్టం ప్రకారం 27.9.2017 తేదీ గల ఎస్.ఓ.నెం3159 (ఇ) ద్వారా భారతీయ గెజిట్‌లో 3(ఎ)లో ప్రచురించడమయింది.

**శ్రీ పి. నరేందర్ రెడ్డి (స్థానికసంస్థలు – రంగారెడ్డి):–** అధ్యక్షా, ఎన్‌హెచ్‌ఎఐ క్రింద హైదరాబాదు నుండి మన్నెగూడ(47 కి.మీ) వరకు మాత్రమే నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి రూ.800కోట్లతో ప్రతిపాదనలు పంపినందుకు మంత్రిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మన్నెగూడ నుండి రావులపల్లి వరకు 73కిలోమీటర్లు ఎన్‌హెచ్ క్రింద రెండు లేన్ల రోడ్లుకు రూ.230కోట్లతో టెండర్లు పిలిచి పనులు కూడా మొదలుపెట్టారు. మనం చూస్తున్నాం, ఈ మధ్యన గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పట్టణాలకు వలస వస్తున్నారు. పరిగి పట్టణంలో గతం కంటె జనాభా మూడు రెట్లు పెరిగి, పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరగడంతో యాక్సిడెంట్స్ అవుతున్నాయి. కొడంగల్ పట్టణంలో కూడా జనాభ పెరిగింది కాబట్టి ఈ రెండు పట్టణాలకు బైపాస్ రోడ్లు నిర్మించాలని మంత్రిగారిని కోరుతున్నాను. పరిగి మరియు కొడంగల్ పట్టణాలలో బైపాస్‌లు నిర్మించడానికి అనుకూలమైన స్థలాలు ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ వాటాతోనైనా ఈ రెండు పట్టణాలకు బైపాస్‌లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కొంపల్లి యాదవరెడ్డి:–** అధ్యక్షా, ఇది మా ప్రాంతం కాబట్టి ఇంతకు ముందే మంత్రిగారికి రెండుసార్లు

ఈవిషయాన్ని రిప్రజెంట్ చేశాం. చేవెళ్ల, మొయినాబాదు లకు బైపాస్‌లు వేసి, పరిగి, కొడంగల్ పట్టణాలకు బైపాస్‌లు వేయకపోతే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఆ రెండు పట్టణాలకన్నా ఈ రెండు పట్టణాలు పెద్దవి. ఈ మూడు సంవత్సరాలలో నాలిగింతల ట్రాఫిక్ అక్కడ పెరిగింది. కాబట్టి పరిగి మరియు కొడంగల్ పట్టణాలకు ఏ రకంగానైనా సరే బైపాస్‌లు నిర్మించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ ప్రశ్న రంగారెడ్డి జిల్లాకు సంబంధించిందైనా మంత్రిగారు మా జిల్లాకు సంబంధించిన వాళ్లు కాబట్టి అడుగుతున్నాను. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు నాలుగు లేన్ల రోడ్లు మంజూరయింది. నా స్థానిక మండలం కొల్లూరు బైపాస్ రోడ్డుకు సంబంధించి చాలా సమస్యలున్న మాట వాస్తవం, మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొచ్చాం, వారికి రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. స్థానిక వర్తకులు కూడా మనవి చేశారు. తల్లాడ, కొల్లూరు, వైరా, కొణిజెర్లకు సంబంధించి ఇబ్బందులు తొలగి పోయాయా? ఏమైనా పెండింగున్నాయా? బైపాస్ వేసే ఆలోచన వుంటే ఏ రకంగా వేస్తున్నారు? స్థానికుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారా? బైపాస్ రోడ్డు వేయడమన్నది ఆహ్వానించదగ్గ పరిణామమే. But at the same time, స్థానిక అంశాలు కూడా ఉన్నాయి. అవి పరిగణనలోకి తీసుకొని చేయడానికి మీముందున్న ప్రణాళిక ఏమిటని అడుగుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు నరేందర్ రెడ్డిగారు బైపాస్‌ల గురించి అడిగారు. మన్నెగూడ నుంచి బోర్డర్ వరకు డబుల్‌లేన్ పేవ్డ్ షోల్డర్స్ వేస్తున్నాం. ఆ ప్రాజెక్టు డిలే కాకూడదనే ఉద్దేశంతో ప్రస్తుతానికి ఈ రెండు పట్టణాలలో నాలుగు లేన్ల పనులను తీసుకుంటున్నాం. ప్రాజెక్టు మంజూరైంది, డిలే కాకుండా పనులు మొదలు పెట్టాలనే ఉద్దేశంతో ప్రస్తుతానికి బైపాసులను పోస్ట్‌పోన్ చేశాం. తర్వాత తప్పకుండా ఆ రెండు పట్టణాలకు బైపాస్‌ల నిర్మాణం తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ, తల్లాడ మరియు కొల్లూరు పట్టణాలకు బైపాస్‌లు అడిగారు. తప్పకుండా బైపాస్‌ల నిర్మాణం కొనసాగుతుందని తెలియజేస్తున్నాను.

11.00 ఉ.

## చైనా తయారీ క్రిమిసంహారక మందులు

ప్రశ్న నెం.2436 (137)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కొంతమంది డీలర్లు, రాష్ట్రంలో చైనాలో తయారైన క్రిమి సంహారక మందులను విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ ఉత్పత్తులను వినియోగించడం వల్ల అనేకమంది రైతులు మరణించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, సంబంధిత విషయంపై తీసుకున్న చర్య ఏమిటి;

(ఈ) నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించాలనే విషయం పరిశీలనలో ఉందా;

(ఉ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి): (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, నేను ఈ ప్రశ్నలో 'చైనా క్రిమి సంహారక మందుల' తోపాటు, 'చైనా మేడ్ స్ప్రేయర్స్' గురించి రాసిచ్చాను. ఆ రెండవ అంశం ప్రశ్నలో రాలేదు. టెక్నికల్ ఎర్రర్ అయివుండవచ్చు. చైనా మేడ్ స్ప్రేయర్స్ వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతోంది.

మహారాష్ట్రలోని యవత్‌మాల్ ఏరియాలో తొమ్మిది మంది బి.టి.కాటన్ రైతులు, 'ప్రొఫెక్స్ సూపర్' అనే ఇన్‌సెక్టిసైడ్ అనే పురుగుల మందునీ, చైనా మేడ్ స్ప్రేయర్‌ను వాడడం వల్ల చనిపోయారు. 70 మంది రైతులకు కళ్ళు, శ్వాసకోశ వ్యాధులు రావడం జరిగింది. వసంతరావు నాయక్ షేట్‌కారీ, స్వావలంబన మిషన్ వాళ్ళు, మహారాష్ట్రకు సంబంధించిన వన సంరక్షణ సమితులు, environmentalistsతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను వేసి రైతులకు అటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని సంకల్పించారు.

గౌరవ మంత్రిగారు 'లేదండీ' అని సమాధాన మిచ్చినప్పటికీ, నాకున్న సమాచారం ప్రకారం, ఈ ఇన్‌సెక్టిసైడ్ మరియు చైనా మేడ్ స్ప్రేయర్‌ల విషయమై మహారాష్ట్ర బోర్డరులోని నిజామాబాదు, ఆదిలాబాదు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పోస్టర్లు అంటించడం వంటి కొన్ని కార్యక్రమాలతో కొంత అలెర్ట్ మెకానిజం చేశారని తెలిసింది. కానీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1 లక్ష 5 వేల హెక్టార్లలో ప్రత్తి పంటను వేయడం జరిగింది. మామూలుగా 3 ఎకరాలకు పురుగుమందులను కొట్టడానికి పట్టే సమయంలో, చైనా స్ప్రేయర్‌లను ఉపయోగిస్తే 16 ఎకరాల్లో పురుగుమందులను చల్లవచ్చు. తొందరగా పని పూర్తవుతుందని చైనా స్ప్రేయర్లను ఉపయోగిస్తున్నారు. ఆల్‌రెడీ రిపోర్టు అయినటువంటి సంఘటనలున్నాయి. ముఖ్యంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బూర్గంపాడు మండలంలో లక్ష్మీదేవి పల్లిలో చైనా స్ప్రేయర్స్ ఉపయోగించడం వల్ల రైతులు ఇబ్బందులకు గురైన సంఘటనలున్నాయి. నా దగ్గర పేర్లతో సహా సమాచారముంది. కొంతమంది ట్రైబల్ ఫార్మర్స్ కూడా ఇబ్బందులుపడ్డారు. అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్, శత్రునాయక్ గారు gloves, spectacles, mask around mouth & nose, shower bath వంటి వాటిని ఉపయోగించాలంటూ, అనేక రకాలుగా స్ప్రేయింగ్ జాగ్రత్తలు చెప్తున్నప్పటికీ, రైతులు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇదంతా జరుగుతోంది. అన్ని ఫెర్టిలైజర్స్ షాపులకు సర్క్యులర్స్ కూడా ఇస్యూ చేశారు.

ఈ సందర్భంగా నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, చైనా స్ప్రేయర్స్‌ను బ్యాన్ చేసే ఆలోచన ఉందా? మహారాష్ట్రలో జరిగిన సంఘటనలు మన సరిహద్దులకు రాకుండా చర్యలు తీసుకుంటున్నారా? నకిలీ విత్తనం, నకిలీ వ్యవహారం, నకిలీ పెస్టిసైడ్స్ కూడా మన దగ్గరకు రాకుండా మీ ముందున్న టాస్క్‌ఫోర్స్ మెకానిజం ఏమిటి? యవత్‌మాల్ నుంచి గానీ, మరొక చోట నుండి గానీ స్పూరియస్ ఫెర్టిలైజర్స్ రాకుండా తీసుకున్న చర్యలేమిటి? స్ప్రేయర్లు ఉపయోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవేర్‌నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారా? చైనా స్ప్రేయర్ అశనిపాతమై, అనేక ప్రమాదాలకు కారణమవుతున్న నేపథ్యంలో మీ ముందున్న ప్రణాళిక ఏమిటి? వివరాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి :** అధ్యక్షా, టెక్నికల్ రీజన్స్ వల్ల గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు 'చైనా స్ప్రేయర్స్' గురించి అడిగిన సమాచారం ప్రశ్నలో మెన్షన్ కాలేదు. కేవలం పెస్టిసైడ్స్ గురించే ప్రశ్న ఉంది కాబట్టి, దానికే నేను సమాధానం చెప్పాను.

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8513 పెస్టిసైడ్స్ అమ్మే డీలర్లు ఉన్నారు. పెస్టిసైడ్స్ శాంపిల్స్‌ను టెస్ట్ చేసేందుకు ప్రతీ సంవత్సరం మేము ఒక టార్గెట్ పెట్టుకుంటాం. 2014–15 సంవత్సరంలో 3709 పెస్టిసైడ్స్ శాంపిల్స్ టార్గెట్‌గా తీసుకుంటే, 3523 శాంపిల్స్‌ను చెక్ చేశాం. వాటిలో 34 శాంపిల్స్‌ను మిస్ బ్రాండెడ్ శాంపిల్స్‌గా గుర్తించడం జరిగింది. 2015–16 సంవత్సరంలో 3710 పెస్టిసైడ్స్ శాంపిల్స్ టార్గెట్‌గా తీసుకుంటే, 3376 శాంపిల్స్‌ను చెక్ చేశాం. వాటిలో 17 శాంపిల్స్‌ను మిస్ బ్రాండెడ్ శాంపిల్స్‌గా గుర్తించడం జరిగింది. 2016–17 సంవత్సరంలో 3710 పెస్టిసైడ్స్ శాంపిల్స్ టార్గెట్‌గా తీసుకుంటే, 3569 శాంపిల్స్‌ను చెక్ చేశాం. వాటిలో 6 శాంపిల్స్‌ను మిస్ బ్రాండెడ్ శాంపిల్స్‌గా గుర్తించడం జరిగింది. ఈ సంవత్సరంలో 15.11.2017 వరకు 3710 పెస్టిసైడ్స్ శాంపిల్స్ టార్గెట్‌గా తీసుకుంటే, 2166 శాంపిల్స్‌ను చెక్ చేశాం. వాటిలో 8 శాంపిల్స్‌ను మిస్ బ్రాండెడ్ శాంపిల్స్‌గా గుర్తించడం జరిగింది. మిస్ బ్రాండెడ్‌కు సంబంధించిన వారిపైన చర్యలు తీసుకుంటాం.

గౌరవ సభ్యులు మహారాష్ట్ర బోర్డర్‌లో జరిగిన సంఘటన గురించి చెప్పిన మాట వాస్తవం. కొంతమంది తెలిసో, తెలియకో పురుగుమందులు వాడినప్పుడు, ఆ వాసనతో లేదా ఆ ప్రభావంతో చనిపోయారు. ఆ వార్త వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకున్నాం. ఆ చర్యలకు సంబంధించిన పామ్‌ఫ్లెట్‌లు, వాల్ పేపర్లను సభకు చూపించేందుకు ముందుగానే తమరి అనుమతిని తీసుకున్నాను. (పామ్‌ఫ్లెట్‌ను సభకు చూపిస్తూ) ఈ పామ్‌ఫ్లెట్‌ను ముద్రించి గ్రామగ్రామానికీ పంపించాము. అవేర్‌నెస్ ప్రోగ్రాములను స్టార్ట్ చేశాం. (వాల్‌పేపర్‌ను సభకు చూపిస్తూ) పురుగుమందులను ఏవిధంగా వాడాలి అనే విషయాలను ముద్రించి గ్రామగ్రామానికీ పంపించాము. మాస్క్‌లు ఇస్తున్నాం. షర్టులు ఇస్తున్నాం. బూట్లు కూడా ఇస్తున్నాం. నివారణ చర్యలు చేపట్టడం కోసం, ఏ రైతుకూ కూడా పెస్టిసైడ్స్‌ను స్ప్రే చేయడం వల్ల ప్రాణ నష్టం జరగకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటాం. గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి దృష్టికి వచ్చిన అంశాలు ఇంకేమైనా ఉన్నా, మాకు చెబితే, ప్రభుత్వం తప్పనిసరిగా తగు తక్షణ చర్యలు తీసుకుంటుంది.

## సామాజిక మాధ్యమాల నెట్‌వర్కింగ్ నియంత్రణ

ప్రశ్న నెం.2417(70),

సర్వశ్రీ ఫారూక్ హుస్సేన్, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో సమానంగా సోషల్ మీడియా ముసుగులో కొన్ని రిజిస్టర్డ్ కాని ఛానల్స్ పని చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగమవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఈ) అయితే, దానిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున, గౌరవ రోడ్లు & భవనాలు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) రాష్ట్రంలో కొన్ని ఆన్‌లైన్ వెబ్ ఛానల్స్, వెబ్ న్యూస్ పోర్టల్స్ ప్రస్తుతం నడుస్తున్నాయి.

(ఆ) ఆన్‌లైన్ వెబ్ ఛానల్స్, వెబ్ న్యూస్ పోర్టల్స్ నిర్వహణ కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి కానందున, అటువంటి అస్తిత్వాలపై ప్రభుత్వం వద్ద ఎటువంటి సమాచారం లేదు.

(ఇ) అవునండీ. సోషల్ మీడియా దుర్వినియోగం పట్ల సంబంధిత పౌరుల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని నియతకాలిక ఫిర్యాదులు అందాయి. ఇవి ప్రాథమికంగా క్రింది వాటికి సంబంధించినవి

1. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, వైట్‌కాలర్ నేరాలు క్రింద వాటికి సంబంధించినవి

2. ఆన్‌లైన్ బెదిరింపులు, దుర్వినియోగం మొదలైనవి

3. గుర్తింపును దొంగతనం చేయడం

4. ద్వేషించే అంశాలు

(ఈ) అందిన ఏదేని ఫిర్యాదుపై ఫిర్యాదు స్వభావం ఆధారంగా విచారించడమవుతుంది. సముచితమని భావించిన చోట 2000 ఐటి చట్టం, ఐపిసిల యొక్క నిబంధనలను ప్రయోగించడమవుతుంది.

**SRI FAROOQ HUSSAIN (NOMINATED):**

جناب فاروق حسین (Janab Farooq Hussain): صاحب! ریاست تلنگانہ بالخصوص شہر حیدرآباد میں بے حساب سوشل میڈیا کام کر رہے ہیں۔ ان کا رجسٹریشن کونسا ڈپارٹمنٹ کر رہا ہے، ان کے Rules and Regulations کون بناتا ہے۔

హైదరాబాదు పట్టణంలో సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్లుగా పనిచేస్తోంది. వీటి రిజిస్ట్రేషన్ కోసం ఏదైనా డిపార్ట్‌మెంట్ ఉన్నదా? వీటికి చెందిన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమైనా ఉన్నాయా? ఇష్టమొచ్చినట్లు సత్యదూరమైన వార్తలు కూడా ప్రచారం చేయడం జరుగుతోంది.

Rules and Regulations کیا ہیں۔ نیوز کو بار بار شیر کرتے ہیں چیرمین صاحب مجھے ایسا محسوس ہوتا ہے کہ یہ بھی Electronic and Print Media کی طرح میڈیا کام کر رہے ہیں۔ اگر نہیں تو پھر اس قسم کی Social Media سے وابستہ افراد کے خلاف ایسے میڈیا میں اہم باعزت لوگوں کی توہین کر رہے ہیں جن میں ملک کے وزیر اعظم اور دوسرے ممالک کے سربراہ شامل ہیں۔ حال ہی کی بات ہے کہ وزیر اعظم کو باجا بجاتے ہوئے اور امریکہ کے صدر کو ناچتے ہوئے بتایا گیا ہے۔ کل ہی کی بات ہے کہ ہمارے ہر دل عزیز چیف منسٹر کی جانب سے اسمبلی میں حضور نظام کے تعلق سے دیئے گئے بیانات پر کسی نے قابل اعتراض ویڈیو پوسٹ کیا اس کے خلاف پولس میں کیا شکایت بھی درج ہوئی ہے۔ اس social media سے وابستہ افراد بلاک میل بھی کر رہے ہیں۔ حال ہی میں چار مینار پولیس نے ایک سونے کی دوکان والے کو بلاک میل کرنے کی پاداش میں Social Media کے ممبران کے خلاف کاروائی بھی کی ہے۔

ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాకు రిజిస్ట్రేషన్ ఉన్నది. కానీ సోషల్ మీడియాకు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదు. ప్రధానమంత్రి నుండి మొదలు పెట్టి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపిఎస్‌లను ఇష్టమున్నట్లు చూపించి, మన పరువుని, మన భారత దేశ పరువుని, మన రాష్ట్రపరువుని బజారుపాలు చేస్తూ ఉన్నారు. దానిమీద ఏమైనా యాక్షన్ తీసుకునే ఆలోచన ఏమైనా ఉన్నదా? వాటిమీద కేసులు పెట్టే ఆలోచన ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను.

**శ్రీ ఎం..ఎస్. ప్రభాకర్ రావు:-** అధ్యక్షా, ఈ సోషల్ మీడియా గురించి మొన్న ప్రత్యేక ప్రస్తావనలో కూడా ప్రస్తావించాను. Social mediaలో Facebook, twitter, skype, instagram, linkedin, google వంటి కంపెనీలు ఉన్నాయి. ఇవన్నీ కూడా interlinked companies. ఇవన్నీ కూడా foreign laws, foreign policies ప్రకారం ఏర్పడిన foreign companies. మన దగ్గర ఎలాంటి Law లేదు. కంట్రోల్ చేయడానికి ఏమీ లేదు. ఈ సోషల్ మీడియా విషయంలో advantage, disadvantage రెండూ ఉన్నాయి.

Advantage గురించి ఒక చిన్న ఉదాహరణ చెప్తాను. దిల్‌సుఖ్‌నగర్‌లో నూరుద్దీన్ అనే 21 సంవత్సరాల పిల్లవాడు, హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నాడు. వాళ్ల హాస్టల్ ముందు 81 సంవత్సరాల వయస్సు కలిగిన సత్యమ్మ అనే ఒక

వృద్ధురాలు, చాలా వీక్‌గా ఉండి, ఒంటిపైన దెబ్బలు ఉండి, చాలా దయనీయ స్థితిలో ఉండడాన్ని ఆ పిల్లవాడు చూశాడు. అది చూసి, ఆ పిల్లవాడు తట్టుకోలేక, మన మంత్రి కే.టి.ఆర్. గారికి ఒక ట్వీట్ చేశాడు. వెంటనే అరగంటలో, ఒక స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటు చేసి, ఆ వృద్ధురాలిని అక్కడి నుండి తీసుకెళ్లి, ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించి, వారికి అన్ని విధాలా మెడికల్ ఫెసిలిటీస్ కల్పించి, సి.టి. స్కాన్ చేసి, ఆమెను వాళ్ళ కుటుంబానికి అప్పజెప్పడం జరిగింది. ట్వీట్ చేయడం వల్ల, ఒక మంత్రి వెంటనే స్పందించడం వల్ల ఈ సోషల్ మీడియా వల్ల advantage వచ్చింది.

Disadvantage గురించి చూస్తే, ఫేస్‌బుక్‌లో చాలా క్రైమ్స్ జరుగుతూ ఉన్నాయి. Sex extortions ఎక్కువగా జరుగుతున్నాయి. మనీ స్కామ్‌లు ఎక్కువగా జరుగుతూ ఉన్నాయి. పిల్లల కోసం Blue Whale అనే ఒక daring game ఉంది. ఇది dangerous game. దీనికి పిల్లలు చాలా addict అయిపోతున్నారు. ఈ గేములో కొన్ని tasks ఉంటాయి. అవి ఎలా ఉంటాయంటే, jump from fourth floor, hang yourself, burn yourself, sleep on the track. ఇలాంటివన్నీ ఆ గేమ్‌లో చెప్పి, పిల్లల మైండ్ అంతా కూడా pollute అయిపోయి suicide trendకు దారితీస్తున్నాయి. ఈ గేమ్ వల్ల మన దేశంలో 10 నుండి 20 మంది యువకులు suicide చేసుకోవడం కూడా జరిగింది. ఇలాంటివన్నీ foreign policies ఆధారంగా ఏర్పడిన foreign companies. కాబట్టి, ఇలాంటి వాటికి సంబంధించి ఒక చట్టం చేసే అధికారం మనకి ఉన్నదా? అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

అబ్బాయిలే అమ్మాయిల ఫోటోలు పెట్టి, అమ్మాయిల్లాగా ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి, అమ్మాయిలతో ఛాటింగ్ చేసి, అమ్మాయిల ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకొని, వారిని బ్లాక్‌మెయిల్ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా 10వ తరగతి, పన్నెండవ తరగతి చదివే టీనేజీ పిల్లలు దీనికి బలిపశువులు అవుతున్నారు. ఫేక్ అకౌంట్లను నియంత్రించేందుకు ఏమైనా చట్టముందా? చట్టం లేకపోతే చట్టం తీసుకువచ్చే అధికారం మనకున్నదా? అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు:-** అధ్యక్షా, ఇది చాలా సీరియస్ అంశం. ఈరోజు సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లుగా కథనాలు వస్తున్నాయి. సోషల్ మీడియా అసలు అర్థం వేరుగా ఉంది. సామాజిక అవసరాలు, సామాజిక చైతన్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ. వీటన్నిటికీ సంబంధించిన సోషల్ మీడియా, ఈరోజు దాని బాధ్యతను, దాని పరిమితిని మించి ఇష్టమొచ్చినట్లుగా వ్యాఖ్యానాలు చేస్తున్నాయి. మంత్రుల మీద, ముఖ్యమంత్రుల మీద, ఇతరత్రా సెలబ్రెటీస్ మీద రకరకాలుగా వాళ్ళ ఇష్టమొచ్చిన ధోరణులను ప్రదర్శిస్తూ, లేనిపోని వ్యాఖ్యానాలను సోషల్ మీడియాలో చూపిస్తూ, ప్రజల మనస్సులను కలుషితం చేస్తున్నాయి. ఈమధ్య సోషల్ మీడియా వాట్సప్‌లో ఒక క్లిప్పింగ్‌ను చూశాం. గౌరవ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో కల్లు విషయం మీద మాట్లాడుతున్న వీడియోలో అసలు వాయిస్‌ను తీసేసి, గౌరవ ముఖ్యమంత్రిగారు తాగి మాట్లాడుతున్నట్లుగా వేరే వాయిస్‌తో ఇమిటేట్ చేసి, వారి మాటలకు, భావాలకు అనుగుణంగా దానిని చొప్పించి, డబ్బింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది. అది ఒక నిమిషం, కొన్ని సెకన్ల పాటు ఉన్న క్లిప్పింగు. ఇలాంటి ప్రచారం ఏరకమైన ప్రభావాన్ని చూపుతుంది? అంతేకాకుండా, మంత్రులు మొదలగువారు 'ఆ పార్టీలో చేరుతున్నారు, ఈ పార్టీలో చేరుతున్నారు' అని లేనిపోనివి క్రియేట్ చేసి, ఈ సోషల్ మీడియా అవాస్తవాలను చూపిస్తోంది. సోషల్ మీడియా, దాని పరిధిలో ఉంటే, దానివల్ల ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, విశృంఖలంగా, బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తూ ప్రసారం చేస్తున్నాయి. వాటిమీద ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టవలసిన అవసరముంది. వాటిని చాలా సీరియస్‌గా పరిగణించవలసిన అవసరముందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:** అధ్యక్షా, ప్రస్తుతానికి వీటిని రెగ్యులరైజ్ చేసే అధికారం, ఏ చట్టంలో లేదు. గతంలో సమాచార చట్టం-2000లోని సెక్షన్-66 ప్రకారం చర్యలకు అవకాశముండేది. అదికూడా సుప్రీమ్ కోర్టు స్ట్రక్‌డౌన్ చేసినందున, కేవలం క్రిమినల్ కేసులు తప్ప వేరే అవకాశాలు లేవు. గౌరవ సభ్యులు ప్రభాకర్ రావు చెప్పినట్లుగా, చట్టం చేసే అవకాశాలను అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**మిస్టర్ ఛైర్మన్:-** క్వశ్చన్ అవర్ ముగిసినట్లుగా భావించవలసిందిగా కోరుతున్నాను.

గౌరవ సభ్యులకు ఒక సూచన. ఎవరైనా సభ్యుడు మాట్లాడుతూ ఉంటే, అతను ఏ సబ్జెక్టు మీద మాట్లాడుతున్నాడో వినడానికి ప్రయత్నం చేయాలి. మంత్రిగారు సమాధానం చెప్తూ ఉంటే, ప్రభుత్వ పాలన ఎలా

జరుగుతుందో తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలి. మళ్ళీ మంత్రిగారు దొరుకుతారో, లేదో అని వచ్చి మంత్రి గారితో సభలో మీటింగులు పెట్టుకుంటూ కొంతమంది సభ్యులు కూర్చోవడం భావ్యం కాదు అని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు స్పెషల్ మెన్షన్స్.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(a) **శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్:-** అధ్యక్షా, సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల అసోసియేషన్‌వారు ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రత్యేక ప్రస్తావన ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వ టీచర్లతో సమానమైన స్కేళ్ళను అమలు చేయాలని వారు కోరుతున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సమయంలో, నిర్దేశించిన ఫలితాలు రాని కారణంగా ఆయా గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు కట్ చేయడం వంటి పనిష్మెంట్లు ఇచ్చారు. అయితే, ఈ రూల్-28(పనిష్మెంట్ల)ను తొలగించాలని వారు కోరుతున్నారు.

అదేవిధంగా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 738 మంది కాంట్రాక్టు టీచర్లుగా పనిచేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ టీచర్లకు హెల్త్ కార్డులు జారీ చేసినట్లుగా, గురుకులాల్లో పనిచేసే టీచర్లకు కూడా హెల్త్‌కార్డులను జారీ చేయాలని వారు కోరుతున్నారు.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(b) **శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, పంచాయితీ రాజ్ శాఖకు సంబంధించిన అంశం. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పాఠశాలల్లో గత 30, 40 సంవత్సరాల నుండి పార్ట్‌టైం స్వీపర్స్ పనిచేస్తున్నారు. వారిలో కొంత మందిని రెగ్యులరైజ్ చేశారు. ఇంకా కొంతమంది మాత్రమే మిగిలారు. తక్కువ వేతనంతో ఎక్కువ పని చేస్తున్నాము కాబట్టి, వారి సర్వీసుని రెగ్యులరైజ్ చేయడం గానీ, లేదా, వారి జీతభత్యాలను పెంచడం గానీ చేయాలని వారు కోరుతున్నారు.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డిగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వారు చెప్పిన అంశాన్ని పరిశీలన చేస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

c) **శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్ట భద్రుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, గత కొన్ని రోజులుగా యూనివర్శిటీ పార్ట్ టైమ్ లెక్చరర్స్ సమ్మెలో ఉన్నారు. కాంట్రాక్టు నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా సమ్మెలో ఉన్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, వారిని అప్‌గ్రేడ్ చేయాలని, రెగ్యులర్ లెక్చరర్స్‌తోపాటు సమాన వేతనాలు ఇవ్వాలనే డిమాండులతో వారు సమ్మె చేస్తున్నారు. పది సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న ఈ సిబ్బందికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(d) **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:-** అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ మినిస్టర్ గారికి సంబంధించిన అంశం. ప్రత్తి పంటకు సంబంధించి రెండు సభల్లో జరిగిన చర్చల్లో సిసిఐ ద్వారా గానీ, లేదా జిన్నింగ్ మిల్స్ ద్వారా గానీ ప్రత్తిని మార్కెట్‌లో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అది క్షేత్రస్థాయి మార్కెట్‌లో అమలు కావడం లేదు. మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్‌లలోని జిన్నింగ్ మిల్స్‌లో దోపిడీ జరుగుతోందని పత్రికల హెడ్‌లైన్స్‌లో కూడా రావడం జరిగింది.

నిన్నటి రోజున ప్రత్తి కొనుగోలు ధరను ఒకసారి గమనిస్తే, కనీస మద్దతు ధర రూ.4320/-లు ఉంటే, ఖమ్మం మార్కెట్‌లో మినిమమ్ ప్రైస్ రూ.3800/-; వరంగల్ మార్కెట్‌లో మినిమమ్ ప్రైస్ రూ.3500/-, మాగ్జిమమ్ ప్రైస్ రూ.4500/-; ఆదిలాబాదు మార్కెట్‌లో మినిమమ్ ప్రైస్ రూ.4211/-. కానీ, ఉత్తర్‌ప్రదేశ్ మార్కెట్‌లో రూ.5950/- నుండి రూ.6150/- వరకు ప్రత్తి ధర పలికింది. గుజరాత్ మార్కెట్‌లో ప్రత్తి ధర దాదాపు రూ.4580/- ఉంది. మహారాష్ట్రమార్కెట్‌లో ప్రత్తి ధర రూ.4700/- ఉంది. కానీ, మన దగ్గర జిన్నింగ్ మిల్స్ ఉన్నప్పటికీ, రైతుకు సరైన ధర

రావడం లేదు. రైతులు ప్రత్తిని తీసుకుని ఇంకా మార్కెట్‌లో ఉన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి గారితో పాటు ఇతర సభ్యులు కూడా స్వయంగా ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు మార్కెట్లలో పరిస్థితిని చూస్తే, వాస్తవం తెలుస్తుంది. కాబట్టి, తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు, నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. వారు చెప్పిన విషయాలను కూడా పరిశీలిస్తాం.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

11.20 ఉ. (e) **శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రంలోని వివిధ గురుకుల పాఠశాలల్లో కొందరు పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వారు రెగ్యులర్ ఉపాధ్యాయులతో ఏమాత్రం తీసిపోకుండా వారితో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. కాకపోతే వారి వేతనాల్లో, వీరి వేతనాల్లో చాలా వ్యత్యాసం ఉన్నది.

అలాగే, ఈ పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్నారు. కాబట్టి, గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు జీతాలల్లో తగు న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:-** గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలిస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(f) **శ్రీ సబావత్ రాములు నాయక్:-** అధ్యక్షా, సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ ప్రాంతం మేకలకు, గొర్లకు ప్రత్యేకమైనటువంటి ప్రాంతం. ఎవరైనా దావత్ చేసుకోవాలన్నా, పెండ్లి చేసుకోవాలన్నా మేకలు ఎక్కడ బాగుంటాయని అడిగితే నారాయణఖేడ్‌లో బాగుంటాయని అంటారు. మధ్యప్రదేశ్ గొర్లు రోడ్లమీది పేపర్లు తింటాయి. కానీ, నారాయణఖేడ్ గొర్లు, మేకలు ఆకులు, అలములే తింటాయి.

కాబట్టి, నారాయణఖేడ్‌లో గొర్ల, మేకల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:-** గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలిస్తాము.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

**మిస్టర్ చైర్మన్:-** ప్రభుత్వ పిటిషన్స్.

## 2. పిటిషన్స్

(a) **శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానికసంస్థలు – ఆదిలాబాద్):-** అధ్యక్షా, అంగన్‌వాడీ సెంటర్లలో ఖాళీలు ఉన్న ప్రాంతాల్లో మినీ అంగన్‌వాడీ టీచర్లు పని చేస్తున్నారు. వీరు తక్కువ వేతనంతో మెయిన్ అంగన్‌వాడీ టీచర్లకు సమానంగా పని చేస్తున్నారు.

మెయిన్ అంగన్‌వాడీ టీచర్ల పోస్టులు ఎక్కడైతే ఖాళీలుగా ఉన్నాయో, అక్కడ మినీ అంగన్‌వాడీ టీచర్లు అప్లై చేసుకోవాలని ప్రభుత్వం ఒక సర్క్యులర్ విడుదల చేసింది. కానీ, పది సంవత్సరాలు ఎక్స్‌పీరియన్స్ ఉండాలని ఆ సర్క్యులర్‌లో ఎక్కడా లేదు.

కానీ, జిల్లాల్లోని పి.డి.లు, కలెక్టర్లు పది సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ ఉండాలి, ఒకవేళ పది సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ లేకపోతే ఇతరులను అపాయింట్ చేసి, అక్కడ మిమ్మల్ని(మినీ అంగన్‌వాడీ టీచర్లను) ఆయాలుగా అపాయింట్ చేస్తామని చెబుతున్నారు.

ఈవిషయమై నేను ముఖ్య కార్యదర్శి గారితో మాట్లాడినప్పుడు, అటువంటిది ఏమీలేదు. ఆవిధంగా పిడిలు, కలెక్టర్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో మాకు కూడా అర్థం కావడం లేదు అని చెప్పడం జరిగింది. అలాగే ఇన్ని రోజులు మినీ అంగన్‌వాడీ టీచర్లు చాలీచాలని జీతాలతో మెయిన్ అంగన్‌వాడీ టీచర్లతో సమానంగా ఎంతో ఆశతో పని చేస్తూ వారికి అన్యాయం జరుగుతున్న సందర్భంలో ఈ మినీ అంగన్‌వాడీ టీచర్లు ఒక పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ పిటిషన్‌ను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

పది సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ ఉండాలనేది సర్క్యులర్‌లో లేనప్పటికీ పిడిలు, కలెక్టర్లు అడ్డుపడుతున్న సందర్భంగా ప్రభుత్వం పిడిలకు, కలెక్టర్లకు తగిన సూచనలను ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ చైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

(b) **శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలోని హైస్కూల్‌లో పని చేస్తున్నటువంటి శ్రీమతి కల్వాల రమాదేవి, ఇంగ్లీష్ టీచరు తేది.16.12.2014న క్యాన్సర్ వ్యాధితో మరణించారు.

వారి పిల్లలు చాలా చిన్న పిల్లలు, ఒక అబ్బాయి 5 సంవత్సరాలు, ఒక అమ్మాయి 3 సంవత్సరాలు. దాంతో వారి కుటుంబ పరిస్థితి దీనంగా ఉంది. కాబట్టి, తక్షణమే కారుణ్య నియామకం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమె భర్త శ్రీ దుగ్గల సాగర్ ఒక పిటీషన్ సమర్పించారు. కానీ, ఇంతవరకు కూడా కంపాషనేట్ అపాయింట్‌మెంట్ రాకపోవడం వల్ల వారు నన్ను ఆశ్రయించడం జరిగింది. మీద్వారా వారి అభ్యర్థన పత్రాన్ని పిటీషన్ కమిటీకి సమర్పిస్తున్నాను. తక్షణమే కారుణ్య నియామకం చేసేట్లుగా పిటీషన్ కమిటీలో చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

**మిస్టర్ ఛైర్మన్‌:–** 'టీ' విరామం కొరకు సభను 15నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

('టీ' విరామం కొరకు సభ ఉదయం 11.28 గంటలకు వాయిదా పడింది)

12.00 మ. (టీ విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.10 గంటలకు పునః ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

## III. లఘు చర్చ

## "రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు మరియు కళాశాలల ఏర్పాటు" గురించి

**మిస్టర్ ఛైర్మన్‌:–** 'రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల ఏర్పాటు' గురించి జరుగుతున్న లఘు చర్చ నిమిత్తం సంబంధిత శాఖామాత్యులు గారిని ప్రధాన అంశాలను వివరించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, సంబంధిత గౌరవ మంత్రివర్యులు శ్రీ జి. జగదీష్‌రెడ్డిగారు అక్కడ శాసనసభలో ఇదే సబ్జెక్ట్ గురించి చర్చిస్తున్నారు. ఒకవేళ తమరు అనుమతిస్తే బిల్లు ప్రధాన అంశాల గురించి చెబుతాను, లేదా గౌరవ సభ్యులు లఘుచర్చలో మాట్లాడిన విషయాలను నోట్ చేసుకుని, సంబంధిత గౌరవ మంత్రిగారు వచ్చిన తరువాత వారికి ఇస్తాను. ఆయా విషయాలపై వారు రిప్లైలో వివరిస్తారు.

**మిస్టర్ ఛైర్మన్‌:–** ఓ.కే. మీరు నోట్ చేసుకుని, సంబంధిత మంత్రిగారికి ఇవ్వండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని 'లఘు చర్చ' ను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌:–** అధ్యక్షా, ఈరోజు లఘుచర్చలో నైవాసిక పాఠశాలల మీద మాట్లాడేందుకు నాకు అనుమతించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికలో 5వ, 6వ, 7వ తరగతులకు పెద్ద ఎత్తున నైవాసిక పాఠశాలలను ఇంగ్లీషు మీడియంలో ఏర్పాటు చేయాలనే ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని మరియు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల హర్ష ధ్వానాలు)

جو چیز اچھی ہے اسکی ستائش ہماری عادت ہے، کیوں کہ 1989 میں اٹھاویس سال پہلے ،ہم منسٹری کا کام کیئے تو ہم کو عادت ہے، آپ میری بات پر خوش ہوئے، یہ میرے لیئے بہت خوشی کی بات ہے۔

అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం గతంలో ఎస్సీలకు సంబంధించి 134 నైవాసిక పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరో 104 కొత్తగా మంజూరు చేయగా, ప్రస్తుతం మొత్తం 238 ఉన్నాయి. గతంలో ఎస్టీలకు సంబంధించి 94 నైవాసిక పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొత్తగా మరో 53 మంజూరు చేయగా, ప్రస్తుతం మొత్తం 147 ఉన్నాయి. గతంలో మైనారిటీలకు సంబంధించి 12 నైవాసిక పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరో 194 కొత్తగా మంజూరు చేయగా, ప్రస్తుతం మొత్తం 206 ఉన్నాయి.

(అధికార పక్షం నుండి అంతరాయం)

అధ్యక్షా, వారు టీచర్‌గా పనిచేశారు, అంత అనుభవం ఉన్న వారికి ఓపిక లేకపోతే ఎలాగండి. ఎలా చదువు చెబుతారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడు మధ్యలో వారు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను విత్‌డ్రా చేసే సమస్యే లేదు. నేను అన్ పార్లమెంటరీ మాటలు మాట్లాడలేదు. నేను రన్నింగ్ కామెంటరీ వద్దని అన్నాను. ఒక లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడేటప్పుడు, వారికి ఎలాంటి హక్కు లేదు. మాకు ఛైర్ అనుమతి ఇచ్చింది కాబట్టి నేను మాట్లాడుతున్నాను.

جناب کڈی یم سری ہری(Janab Kadiyam Sri Hari): ایل او پی صاحب! آپ کو کہیں جانے کی ضرورت نہیں ہے صاحب، آپ discussion میں رہیں اور participate بھی کریں۔

గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతున్నప్పుడు వెనక నుంచి సంఖ్య కరెక్ట్ కాదని ఎవరో కామెంట్ చేస్తే, అది నేనే చేశాననే ఉద్దేశ్యంతో వారు అలా అని ఉండవచ్చు, ఇక్కడ ఉన్న వారిలో పంతులు నేనే కదా!

**మిస్టర్ ఛైర్మన్‌ః–** పాతూరి సుధాకర్ రెడ్డి గారు అనుకొని వారు (ఎల్‌ఓపి) ఆ మాట అన్నారు.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌ః–** అధ్యక్షా, ఈ లఘు చర్చలో కొంత సమాచారం ప్రభుత్వం ఇచ్చింది. కాబట్టి, బీద వారైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కొరకు నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ చర్చను మొదలు పెట్టాను. అది కూడా వారికి వినే ఓపిక లేకపోతే, strategic గా మమ్ములను బయటికి పంపాలనే ఉద్దేశ్యం ఉంటే, మేము ఏమి చెప్పలేము.

అధ్యక్షా, గతంలో బిసిలకు సంబంధించి 19 నైవాసిక పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరో 142 కొత్తగా మంజూరు చేయగా, ప్రస్తుతం మొత్తం 161 పాఠశాలలు ఉన్నాయి. గతంలో మొత్తం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల పాఠశాలలు 2014వ సంవత్సరం వరకు 296 పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం అదనంగా ఏర్పాటు చేసిన మొత్తం పాఠశాలలు 493. పాతవి, కొత్తవి కలిపి మొత్తం 789 పాఠశాలలు ఉన్నాయి.

నేను చెప్పేది ఏమిటంటే, 5వ తరగతి నుండి క్రింది స్థాయిలో చదువుకుంటున్న పిల్లల సంగతి ఏమిటి? there are no proper facilities at primary and secondary level. 7వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతారు, తరువాత వారి పై చదువుల కోసం తీసుకున్న చర్యలు ఏమిటి? ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న కెజి టు పిజిలో భాగంగానే ఈ పాఠశాలలను ఏర్పాటు చేశామని చెప్పారు. కె. జి టు పిజి వరకు మొత్తం 60 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ, 50,000 మంది విద్యార్థులకు మాత్రమే ఈ నైవాసిక పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తోంది.

నేను చెప్పేది ఏమిటంటే, గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రారంభించిన నైవాసిక పాఠశాలల విషయమై, విద్యా శాఖకు సంబంధించిన ఉప ముఖ్యమంత్రిగారు, ఇదే సభలో మాట్లాడుతూ, ఈ అకడమిక్ ఇయర్ పూర్తి కాకముందే, నైవాసిక పాఠశాలల్లో కొంతమంది టీచర్లను వెంటనే రిక్రూట్ చేస్తామని అన్నారు. మళ్ళీ, కొన్ని రోజుల తరువాత 'హడావిడిగా కాదు, ఈ విద్యా సంవత్సరం మధ్యలో చేస్తాం' అని మరొక స్టేట్‌మెంట్ వచ్చింది. ఏమైనా గత మూడు సంవత్సరాలుగా ఈ నైవాసిక పాఠశాలలకు సంబంధించిన టీచర్ల రిక్రూట్‌మెంట్ జరగలేదు.

కానీ, రిటైర్డ్ అయినవాళ్ళనీ, అన్‌క్వాలిఫైడ్ వాళ్ళనీ టీచర్లుగా తీసుకుంటున్నారు. నైవాసిక పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యం మంచిదే. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పిస్తున్నారు. కానీ, టీచర్లు మంచిగా చదువు చెప్పలేకపోతే, తల్లిదండ్రులకు, పిల్లలకు ఈ పాఠశాలల మీద నమ్మకం పోతుంది. మళ్లీ నమ్మకం రావాలంటే కష్టం. ఎందుకంటే, నారాయణ, గాయత్రి వంటి ప్రైవేటు కాలేజీల కంటే కూడా మన ప్రభుత్వ కాలేజీలలో టీచర్లకు ఇచ్చే జీతాలు, మౌలికసదుపాయాలు, గ్రౌండ్ ఫెసిలిటీస్ మెరుగ్గా ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల మీద ప్రజలకు నమ్మకం ఉండటం లేదు. ఆ గవర్నమెంటు, ఈ గవర్నమెంటు అని లేదు. అది ప్రజల్లో ఆనవాయితీగా వస్తోంది. ప్రైవేటు కాలేజీలలో ఎటువంటి సదుపాయాలు లేకున్నా, వారి కాలేజీ గురించి బాగా పబ్లిసిటీ చేయడం జరుగుతోంది.

کون بولے! اچھا ٹھیک ہے، صاحب انہوں نے نہیں کہا۔۔

మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలి అనేటువంటి ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు కాలేజీలలో చేరుస్తున్నారు.

గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో ఉన్న గజ్వేల్‌లోని గురుకుల బాలికల పాఠశాలలో నీటి వసతి లేదు. అందులో చదువుకుంటున్న బాలికల తల్లిదండ్రులు వెళ్ళి చూసి వచ్చారు. అక్కడ డాక్టర్లు లేరు, ఆసుపత్రి లేదు, మౌలిక సదుపాయాలు లేవు అని అక్కడి విషయాలను తెలుపుతూ నాకు లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖను తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి పంపిస్తున్నాను. (లేఖను మంత్రిగారికి పంపారు) అంటే, గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో కొత్తగా ప్రారంభించిన పాఠశాలలో కూడా మౌలిక సదుపాయాలు లేవు. ఒక సంవత్సరంలోనే రాత్రికి రాత్రి భవనాన్ని నిర్మించాలంటే ఎలా వీలుపడుతుంది? అంటే, అది నిజమే. అలా సాధ్యం కాదు. కానీ, ప్లానింగ్ చేసేటప్పుడు, అన్ని విషయాలనూ చూడాలి.

నేను గత కాంగ్రెస్ పార్టీలో మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు మొత్తం 12 పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలకు

రూ.11.00 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇవ్వాళ కామారెడ్డిలో కలెక్టర్ ఆఫీసు గాని, మంత్రిగారి జిల్లా వరంగల్‌లో గాని, జహీరాబాద్‌లో గాని చాలా పెద్ద ఎత్తున మోడల్ భవనాలను నిర్మించడం జరిగింది. గౌరవ సభ్యులు ఆ భవనాలను చూసినట్లయితే మెచ్చుకుంటారు. చాలా మంచి ప్లాన్‌తో ఆ భవనాలను నిర్మించడం జరిగింది.

నేను చెప్పేది ఏమిటంటే, ఆ పాఠశాలలకు అవసరమైన ఎలాంటి రిక్రూట్‌మెంట్ చేయకుండా, సరైన భవనాలు నిర్మించకుండా, ఆ నైవాసిక పాఠశాలలను ప్రారంభించాలని సడెన్‌గా నిర్ణయం తీసుకున్నారు.

ప్రైవేటు కాలేజీలలో సరైన స్థలం లేదు, మౌలిక సదుపాయాలు లేవు, హాస్టల్స్ లేవని అంటూ ఉన్న మనం కూడా అదే పని చేస్తున్నాం. పాఠశాలలు ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఎక్కడపడితే అక్కడ బిల్డింగులను తీసుకున్నాం. సరైన ఆలోచన లేకుండా, గ్రౌండ్‌గాని, గదులుగాని లేకుండా, నీటి వసతి లేకుండా, అక్కడ దొరికేది స్వచ్ఛమైన నీరా, లేదా కలుషితమైన నీరా అనేది చూడకుండా, పాఠశాలలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఒక సామెతలో operation success, but patient died అన్నట్లుగా,

"operation success, but patient died" اس طرح آپ کی نیت اچھی ہے۔ آپ یہ excuse بہت اچھا کیئے ہیں۔ لیکن Infrastucture نہیں ہے، وہاں اسکولس کی بلڈنگ نہیں ہے تو آپ کو Gratuity بڑھانا تھا۔ پچاس پچاس، ساتھ ساتھ اگر ایسا آپ بڑھائیں Infrastucture کے ساتھ ابھی آپ ایسا کریں تو پھر یہ ایک بہت Successful Scheme ہے۔ آئندہ بھی...

కాబట్టి ఈ పాఠశాలలను ఏర్పాటు చేసే పథకాన్ని ప్రాధాన్యతా క్రమంలో తీసుకుని, త్వరత్వరగా ఆ పాఠశాలల కొరకు స్థలాన్ని కేటాయించాలి.

12.20 మ.

آپ اور میں یہ جانتے ہیں۔ ورنگل میں ہم نے تین مرتبہ جگہ بدلی۔ مثلاً ایک جگہ کی نشاندہی کی گئی، ایک جگہ ناریل چھوڑا گیا اور ایک دوسری جگہ بلڈنگ بنائی گئی۔ اس طرح کوئی نہ کوئی کورٹ کا Stay لاتا اور کوئی یہ کہتا کہ یہ پٹہ ہے اور نہیں تو یہ Assigned Land ہے یا پھر کچھ نہ کچھ پرابلم آتی ہے، اتنا آسان نہیں ہے کہ گورنمنٹ کے لنڈس available نہیں ہے تو آپ اس کو جلد سے جلد بنانے کے لیئے کوشش کریں۔

ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా, వాటిని సక్రమంగా నిర్వహించాలని కోరుతూ మరికొన్ని సూచనలు చేయదలుచుకున్నాను.

ఉదాహరణకు ప్రైమరీ స్కూల్స్‌కు అనుమతులు లేకపోవడం వలన ఎన్ని స్కూల్స్ మూతపడ్డాయో తెలిసిన విషయమే. 60 లక్షల మంది విద్యార్థులలో 4 లక్షల మంది విద్యార్థులకు అడ్మిషన్స్ ఇచ్చాము. మరి మిగిలిన పిల్లల పరిస్థితి ఏమిటి? తెలంగాణ ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల నుండి టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరగలేదు. ప్రతి సంవత్సరం డిఎస్సీ వేస్తామంటున్నారు వేయడం లేదు. సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్నారు.

وہ کان کو اچھا لگے اس طرح "اب DSC اس سال آئے گا" تو بیچارے یہ سب ٹیچرس ایک امید میں ہیں کہ اب آئے گا تب آئے گا۔

దోమకొండలో ఒక మీటింగ్‌కు వెళ్లినప్పుడు ఒక అమ్మాయి చాలా బాగా మాట్లాడింది. ఆ అమ్మాయిని పిలిచి డిఎస్సీ మీద, టీచర్స్ మీద ఇంత అవగాహన ఎలా వచ్చిందని అడిగితే అందుకు ఆ అమ్మాయి

ساڑھے تین سال سے میں انتظار میں بیٹھی ہوئی ہوں صاحب۔

రోజూ ఉదయం నుండి ఈ సబ్జెక్ట్ గురించే ఆలోచిస్తుందని ఎప్పుడు డిఎస్సీ పడుతుంది, ఎప్పుడు టీచర్‌ని అవుతా అనే విషయాలను గురించి ఆలోచించడం వలన నాకు ఇంత అవగాహన వచ్చిందని వివరించింది. కొంత మంది డిఎస్సీ గురించి ఎదురుచూసి చూసి వారి అర్హత వయస్సు కూడా దాటిపోతుంది.

కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తారా? చేయరా? ప్రభుత్వ స్కూల్స్‌లో ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ఉన్నది. 11 పాత విశ్వ విద్యాలయాలు ఉన్నాయి మరియు కొత్త విశ్వవిద్యాలయం ఒకటి ఉంది. దానిలో సిబ్బందిని నియమించలేదు. ఆ విశ్వ విద్యాలయాలో 60 శాతం ఖాళీలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో టైమ్ దాటితే రూములకు తాళాలు వేసి పిల్లలను బయటకు పంపిస్తున్నారు. తెలంగాణ పిల్లలు కదా !

غریبوں کے بچے ہیں۔ اگر یہ ایک مہینہ کھائیں تو کیا جائے گا ہر کارکو اس سے کونسی بڑی کمی ہو رہی ہے۔ ایک مہینہ اگر نوکریوں کو ڈھونڈنے کے لیئے...

మరొక కోర్సులో జాయిన్ అవడానికి ఒక నెల రోజులు ఉంటే ఉండనివ్వకుండా తాళాలు వేస్తున్నారు. ఇండో, పాక్ బార్డర్‌లో ఉన్నట్లుగా చేస్తున్నారు. గతంలో మూడు

సంవత్సరాలు కూడా ఉండేవారు. క్రమశిక్షణతో ఉంచాలంటే ఉంచండి. కానీ వారికి కనీసం రెండు నెలలన్నా సమయం ఇవ్వండి.

ان بچّوں کو ایک، دو، اور تین مہینے کا Grace Period دینا چاہیئے، وہ کہاں دور دراز اضلاع میں اپنے گھر جائیں گے Remote Area میں رہنے والے، وہاں جا کر پھر اگر یہاں DSC ہوا تو preparation کرنے کے لیئے بچّوں کے پاس وقت ہونا چاہیئے۔

నా ఉద్దేశ్యం ఏమిటంటే వెనకబడిన తరగతుల వారిని, ఎస్సీ, ఎస్టీలను చిన్న చూపు చూడకుండా, 80% వారే ఉంటారు కాబట్టి, స్కూల్స్‌ను బలోపేతం చేయాలని కోరుతున్నాను. Concept బాగుంది. కానీ operation success, but patient died అన్నట్లుగా ఉంది.

"operation success, but patient died" ایسا نہیں کرتے ہوئے آپ اگر اس کو strength کرنے کے لئے بنائیں اور یہ K.G to P.G ہے یا نہیں؟ کیوں کہ اس کے لیئے پرائمری سطح پوری ختم ہو رہی ہے۔ چار ہزار اسکولس کے اندر addmissions پورے zero ہو گئے ہیں۔ اسکولس پورے بند ہو رہے ہیں۔ کبھی Rationalisation تو کبھی اسکولس کو ضم کرنے کی بات کی جا رہی ہے آخر یہ ہو بھی رہا ہے کہ نہیں۔

గవర్నమెంట్ పాలసీ కరెక్ట్‌గా లేదు, అదే విధంగా ఫీజు రీ-యింబర్స్‌మెంట్ విషయంలో నిన్నటి సభలో చర్చలు జరిగాయి. ఈ విషయాలలో పిల్లలు అయోమయంలో ఉన్నారు.

اس کو بہت زیادہ Neglect کیا گیا ہے، میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ ڈپٹی سی ایم صاحب بے شک یہ ہماری فلاح و بہبود کو دیکھنے والے منسٹر ہیں اگر آپ Correct briefing کریں اور آپ بھی اس میں involve ہو کر آپ کے تجربہ کے ساتھ اور بھی down to earth backward class یعنی دلتوں سے تعلق رکھنے والے ہیں۔ ان کے بچّوں کو اچھی سی تعلیم دینے کے لیئے گورنمنٹ جو بھی کر رہی ہے اس کو کامیاب کرنے کے لئے ہم اپنی طرف سے پوری کوشش کرنے کے لیئے تیار ہے، مگر اسکیمیں نہیں ہیں۔ اس کو ایک بڑا پیمانے پر کھولیں، اور اس میں assistant بنانے کے لیئے آپ کے ذریعہ میں گورنمنٹ سے یہ اپیل کر رہا ہوں۔

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణః-** అధ్యక్షా, రెసిడెన్షియల్ పాఠశాలలపైన లఘు చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. విద్యకు పెట్టే ఖర్చుని లెక్కలోకి తీసుకోకూడదని, మానవ వనరుల అభివృద్ధి కోసమే ఖర్చు పెడుతున్నామనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. దానికి అనుగుణంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు శ్రమ జీవులకు, కష్టజీవులకు, పేద, అణగారిన వర్గాలకు విద్య అందుబాటులోకి వచ్చే విధంగా చేశారు.

గతంలో స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఎన్ని ఉన్నాయని చూసినట్లైతే 296 మాత్రమే ఉన్నాయి. ఈనాడు కేజీ నుండి పీజి వరకు ఉచిత విద్య ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. దానిని మ్యానిఫెస్టోలో పెట్టి ఆ ఆలోచనతోనే ముఖ్యమంత్రిగారు అడుగులు వేస్తున్న పరిస్థితిని మనం గమనిస్తున్నాం. ఆ ఆలోచనలో భాగంగానే బలహీన వర్గాలకు, అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలకు, మైనార్టీలకు ప్రతి నియోజక వర్గానికి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. తక్కువ కాలంలోనే ఎక్కువ పాఠశాలలను ప్రారంభిచడం జరిగింది. బిసి వెల్ఫేర్ కమిటీకి శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌గారు ఛైర్మన్‌గా ఉన్నారు. వారితో కలిసి మేము హైదరాబాదు మరియు ఇతర ప్రాంతాలల్లో ఉన్న బిసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, బిసీ హాస్టల్స్ మరికొన్నింటిని పర్యవేక్షించడం జరిగింది. నారాయణగూడలో ఉన్న బిసి రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లి చూస్తే ఆ స్కూలు వాతావరణం, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు చాలా అద్భుతంగా ఉన్నాయి. కార్పొరేటు పాఠశాలల కన్నా ఎక్కువగా ఉంది. మనం హోటల్‌కు వచ్చామా, స్కూలుకు వచ్చామా అన్నట్లుగా ఆ పాఠశాలను ప్రభుత్వం తీర్చిదిద్దింది.

పిల్లలకు ఇచ్చే పుస్తకాలు, డైనింగ్ హాల్, వారికి పెట్టే భోజనం, రూములు, టాయిలెట్లు, సిబ్బంది వంటి విషయాలను చూస్తే కార్పొరేటు పాఠశాలల్లో కూడా ఆ విధంగా ఉండవు. తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలను అతి తక్కువ కాలంలోనే ఈ విధంగా తీర్చిదిద్దారా అని మేము ఆశ్చర్యపోయాం. అనుకున్న వెంటనే 194 పాఠశాలలను మౌలిక వసతులతో, ఖర్చుకు ఏ మాత్రం వెనకాడకుండా ప్రారంభించారు.

ఈనాడు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాలంటే ప్లే స్కూలుకు, ఎల్‌కెజీ చదవాలంటే లక్ష రూపాయలు ఫీజు కట్టాలి. కానీ తెలంగాణ ప్రభుత్వం పిల్లలను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఒక్కొక్క విద్యార్థికి సగటున లక్ష రూపాయల పైన ఖర్చు పెడుతుంది. అంటే ఇది ఎంత పెద్ద కార్యక్రమమో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

రాబోయే ఐదు సంవత్సరాల్లో ఒక ప్రణాళికను వేసుకొని 546 పాఠశాలలకు దాదాపు రూ. 17,345 కోట్లను

కేటాయించడం జరిగింది. అణగారిన వర్గాలు, ఎవరైతే చదువుకు దూరమైన వారు, సంచార జాతులు, కులవృత్తులు చేసుకునేవారు, తిండి లేనటువంటి వారికి, వారిని చదివించడం కోసం తిండితోపాటు, పుస్తకాలు ఇచ్చి వారు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఇటువంటి కార్యక్రమాలను చేబడుతున్నందు వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా హాజరు శాతం పెరిగి, ప్రైయివేటు పాఠశాలల్లో కొంత హాజరు శాతం తగ్గిన మాట వాస్తవమని తెలియజేస్తున్నాను. ఈ విధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్ కళాశాలలు ఏ విధంగానైతే మూత పడ్డాయో అదే విధంగా ప్రైవేటు పాఠశాలలు కూడా మూత పడిపోయే పరిస్థితులు వస్తాయి. పిల్లలకు తాజాగా ఉన్న కూరగాయలతో భోజనం పెడుతున్న పరిస్థితులను మేము స్వయంగా చూడటం జరిగింది. ఈ విషయాలను సిసి కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తున్నారు. ఈ విధమైన సౌకర్యాలను చూసిన తల్లిదండ్రులు వీటిలో తమ పిల్లలను జాయిన్ చేయడానికి ముందుకు వస్తున్నారు.

గత ప్రభుత్వాల హయాంలో మొత్తం 296 పాఠశాలల్లో సాంఘిక, సంక్షేమ శాఖలో 134, గిరిజన సంక్షేమ శాఖలో 94, బలహీన వర్గాలకు వెనకబడిన తరగులు సంక్షేమం కోసం 19, మైనార్టీలకు 12 ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కెజి - పిజి మిషన్‌లో భాగంగా 2016-17వ సంవత్సరంలో 493 పాఠశాలల్లో సాంఘిక, సంక్షేమ శాఖలో 104, గిరిజన సంక్షేమ శాఖలో 53, వెనకబడిన తరగతులు సంక్షేమం కోసం బలహీన వర్గాలకు 142, మైనార్టీలకు 194లను ఒకేరోజు అన్ని నియోజక వర్గాలలో ప్రారంభించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

ఇవేకాకుండా అట్టడుగు వర్గాలలో ఉన్న యువతీ యువకుల కోసం 53 డిగ్రీ మహిళా కళాశాలలను శాంక్షన్ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలల్లో కూడా ఆడపిల్లలకు ప్రత్యేకంగా ఉండేటట్లుగా చూస్తోంది. వీటి క్రింద ప్రభుత్వం 2,81,379 విద్యార్థుల యొక్క కుటుంబాలకు ఉపయోగపడే విధంగా పెద్ద ఎత్తున ఖర్చు పెడుతోంది. ఒక్కొక్క విద్యార్థి మీద రూ.1,02,725 ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియజేస్తున్నాను.

ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నందు వల్ల ఒక నాడు "ప్రభుత్వ స్కూల్స్ వద్దు ప్రైవేటు స్కూల్స్ ముద్దు" అనే దానిని నేడు "ప్రభుత్వ స్కూల్స్ ముద్దు ప్రైవేటు స్కూల్స్ వద్దు" అని ప్రజలందరూ అనుకునే విధంగా ముఖ్యమంత్రిగారి నిర్ణయం వలన ఇది సాధ్యపడిందని వివరిస్తున్నాను.

అదే విధంగా విద్యార్థులకు ట్రాక్ సూట్స్, బ్లాక్ షూలు, బెల్ట్‌లు, మంచాలు, పరుపులు వంటి సదుపాయాలను కూడా ప్రభుత్వం సమకూరుస్తుంది. తదుపరి మెస్ ఛార్జీలు నెలకు 3వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు రూ. 750ల నుండి రూ.950, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూ. 850 నుండి రూ.1100, ఇంటర్ నుండి పిజి వరకు రూ. 1050 నుండి 1550 వరకు పెంచడం జరిగింది.

అదే విధంగా ఆశ్రమ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను చూసినట్లైతే మెరిట్ మీద మంచి కాలేజీలల్లో సీట్లు సంపాదించిన వారు, కొంత మంది ఐఐటి, డాక్టర్లు అయినవారు కూడా ఉన్నారు. వెనకబడిన అణగారిన వర్గాలలో ఉన్న విద్యార్థులు ఈనాడు నేషనల్ లెవల్లో ఉన్నటువంటి ఇన్‌స్టిట్యూషన్‌లలో ఉన్నారు. వైద్య రంగంలో 87 మంది విద్యార్థులు సీటు సాధించిన వారు ఉన్నారు. ఇక్కడ ఉన్న 328 మంది విద్యార్థులల్లో ఐఐటి- 60, NIT-174 , ట్రిపుల్ ఐటిలో 4, వైద్య రంగంలో 87మంది ఉన్నారు.

వీటికి తోడు ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర విశ్వ విద్యాలయాల్లో, అజీమ్‌ప్రేమ్‌జీ విశ్వ విద్యాలయం, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, నల్సార్, సిఎల్‌ఎటి, సిపిటి వంటి వాటిల్లో సీట్లు సంపాదించిన వారున్నారు. ముఖ్యమంత్రిగారు ఏ రోజుకు ఆ రోజు రెవ్యూ చేసి ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకోవడం వలన అణగారిన వర్గాలకు అవకాశం ఇచ్చి మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి చేయూతనిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఆలోచన ఒక్కటే, ఇల్లు లేదా మరొకటి ఇచ్చినా వారి సమస్యలు తీరిపోవు. వారికి చదువు నేర్పి మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దినట్లైతే అతను బ్రతికి అతని కుటుంబాన్ని కూడా పోషించుకోవడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో విద్యారంగానికి మంచి పెట్టుబడులు పెట్టి విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయం చేస్తున్నారు. అనతి కాలంలోనే ఇంత పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని నేను అభినందిస్తు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

**శ్రీ ఎస్. రామచంద్ర రావు:-** అధ్యక్షా, రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు పాఠశాలలపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

ఏ రాష్ట్రంలోనైనా విద్య అనేది చాలా ప్రాముఖ్యత గల విషయం. కాబట్టి దానిపై శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెసిడెన్షియల్ స్కూల్స్ సంఖ్యను పెంచి అనేక మంది విద్యార్థులకు ముఖ్యంగా వెనకబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా మంచి భోజన వసతి కల్పించే ప్రయత్నం ప్రభుత్వం ఏదైతే చేస్తున్నదో దానిని నేను అభినందిస్తున్నాను.

కానీ రెసిడెన్షియల్ స్కూల్ అనే అంశం కొత్తది ఏంకాదు. గతంలో కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే నవోదయా స్కూల్స్ ఇదే రీతిగా నడిచేవి. దేశవ్యాప్తంగా ఉన్న నవోదయా స్కూల్స్ విజయాలను సాధించాయి. దానిలోనే రెసిడెన్షియల్ క్వార్టర్స్, హాస్టల్స్, మంచి బోధనతో నడుస్తున్నాయి. అదే రీతిలో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా నడవాలని కోరుతున్నాను. దీనిలో ఉన్న కొన్ని లూప్‌హోల్స్‌ను ప్రతిపక్ష సభ్యుడిగా నేను వివరిస్తాను.

ముఖ్యంగా టీచర్స్ విషయంలో ఎంత మంది టీచర్స్‌ను నియమిస్తున్నారు? ఎంత మంది టీచర్స్‌ను ఇప్పటి వరకు నియమించారు? విద్యార్థికి సగటున ఇంత ఖర్చు వస్తుందని ఏదైతే చూపించారో దాని ద్వారా విద్యార్థులు ఎంత శాతం రిజల్ట్స్‌ను సాధిస్తున్నారు? సుమారు 55 నుండి 60 శాతం ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. అంత తక్కువ శాతం రావడానికి కారణాలు ఏమిటి?

**12.40 మ.** విద్యతోపాటు ఆటలు, ఇతర కల్చరల్ యాక్టివిటీస్‌ని కూడా పెంచాలి. వారిలో ఉన్న నైపుణ్యాన్ని ఎంతవరకు బయటకు తీసుకువస్తున్నాము అనేటటువంటి అంశాలు కూడా part of the educational system. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిల్లలకు వారి నైపుణ్యాన్ని పెంచడానికి చాలా అవకాశం ఉంటుంది. ఈ ప్రయత్నంలో కేవలం టీచింగ్ స్టాఫ్ మాత్రమే కాకుండా, పి.ఇ.టి.లతో పాటు, క్రాఫ్ట్స్ అండ్ అదర్ టీచర్స్‌ని కూడా మనం ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా పక్కా భవనాలు ఎన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌కి ఉన్నాయి, ప్రైవేటు భవనాలలో ఎన్ని పాఠశాలలు నడుస్తున్నాయి, అలాంటి వాటిలో సౌకర్యాలు ఉన్నాయా, అనేటటువంటి అంశాలను కూడా మనం ప్రశ్నించుకోవాలి.

మెస్ ఛార్జీల విషయానికి వస్తే ఒక్కొక్క విద్యార్థికి రోజుకి రూ.36.89 మాత్రమే ఇస్తున్నాము. ఆ మొత్తాన్ని పెంచవలసిన అవసరం ఉన్నది. అలాగే మూడు జతల బట్టలు, స్టిచింగ్ ఛార్జీలకు రూ.40మాత్రమే ఇస్తున్నాము. దీనిని కూడా పెంచవలసిన అవసరం ఉంది.

కొత్తగా ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చిన తరువాత, ప్రభుత్వ పాఠశాలల నుండి ఎక్కువ సంఖ్యలో పిల్లలు ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరడం జరుగుతున్నది. రేషనలైజేషన్ పేరు మీద ఆ ప్రభుత్వ పాఠశాలలను కూడా మూసివేయడం జరుగుతున్నది. కన్వెన్షనల్‌గా నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం బాధాకరం. మనం ఇదే హౌజ్‌లో మంత్రిగారు ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను, విద్యార్థుల సంఖ్యను ఏ విధంగా పెంచాలనే విషయం గురించి చర్చించడం జరిగింది. ఇంతకుముందు మిత్రులు బలసాని లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ చెప్పారు గవర్నమెంటు స్కూల్సే ముద్దు, ప్రైవేటు స్కూల్స్ వద్దు అని. మరి అటువంటి ప్రయత్నం మనం చెయ్యాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి టీచర్లు ఉండాలి. వారికి రావలసిన పే స్కేల్స్, ప్రమోషన్లు వంటి అనేకమైన డిమాండ్లు కూడా మన ముందుకు వస్తున్నాయి కాబట్టి, టీచర్ల సమస్యల గురించి కూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది.

అలాగే ఒక Experts Committeeని వేసి, existing school education systemలో, infrastructure set upలో పిల్లలను ఏ విధంగా తీర్చిదిద్దవచ్చు అనే విషయం గురించి ఆలోచించవలసి ఉంది. అదే విధంగా గవర్నమెంటు స్కూల్స్‌ని మూసివేయకుండా, ప్రభుత్వం మీద ఆర్థిక భారం పడకుండా, ఏ విధంగా ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలి అనే విషయం కూడా ఆలోచన చెయ్యాలి.

**శ్రీ కడియం శ్రీహరిః-** అధ్యక్షా, గౌరవ ఎల్ఓపిగారు మరియు శ్రీ రామచంద్రరావుగారు ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని మాట్లాడుతున్నారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప లక్ష్యంతో, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఆలోచించని విధంగా, సాహసించని విధంగా, పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లలందరికి కూడా నాణ్యమైన విద్యను, ఇంగ్లీషు మీడియంలో, రెసిడెన్షియల్ సిస్టంలో ఇంత పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను తీసుకురావడం జరిగింది. మేము ఇచ్చిన నోట్‌లో చాలా స్పష్టంగా ఉంది జూన్ 2,2014 వరకు ఈ రాష్ట్రంలో 296 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఈ రెండు సంవత్సరాలలో అంటే 2016-17 మరియు 2017-18 విద్యా సంవత్సరంలో మనం 546కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసుకున్నాము.ఒక్క మాటలో చెప్పాలంటే it is history. తెలంగాణ వచ్చిన తరువాత ఏమి వచ్చిందని ఎవరైనా అడిగితే కెజి టు పిజిలో భాగంగా పేద వర్గాల బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించడానికి

546 గురుకుల పాఠశాలలు వచ్చాయని చాలా గర్వంగా చెప్పుకోవచ్చు.

ఈ రోజు మన గురుకుల పాఠశాలలను పరిశీలించడానికి ఇతర రాష్ట్రాలనుండి చాలా మంది వస్తున్నారు. ఏ రకంగా నడుస్తున్నాయి, ఏ రకంగా మంచి పనులు చేస్తున్నారు అనే అంశాల గురించి వారు ఆసక్తిగా అడిగి, తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా నేను సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలను కూడా మూసివేసే ప్రయత్నం చేయడం లేదు. కాకపోతే మన ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటు తగ్గుతున్నది. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటును మేము స్టెబిలైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. గతంలో ప్రభుత్వ పాఠశాలల నుండి లక్ష, లక్షా యాభై వేల మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు మైగ్రేట్ అవుతుండేది. ఈ రోజు ఆ మైగ్రేషన్‌ను మేము సక్సెస్‌ఫుల్‌గా ఆపగలిగాము. కొత్తగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా రివర్స్ మైగ్రేషన్ ప్రారంభమయింది. ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు కూడా ఈ రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి,ఎస్సీ,ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరుతున్నారు. ఆ విధంగా రివర్స్ మైగ్రేషన్ మొదలయింది. చాలా సంతోషకరమైన, సంతృప్తిని ఇచ్చే విషయం ఏమిటంటే ఈ రోజు సోషల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఒక విద్యార్థి పైన సంవత్సరానికి రూ. 1.02లక్షలు ఖర్చుపెడుతున్నాము. It is history again. ఇంత బ్రహ్మాండంగా జరుగుతున్న స్కూళ్లను మరింత అభివృద్ధి చేయవలసి ఉంది. అంతేకాదు. విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయవలసి ఉంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవలసిన అవసరం ఉంది. ఆ దిశగానే మేము అడుగులు వేస్తున్నాము. రామచంద్రరావు గారు అన్ని విషయాలు తెలిసినటువంటి వ్యక్తి. వీటిని furtherగా ఎలా బలోపేతం చేసుకోవాలి అనే విషయం గురించి వారు మాకు సూచనలు చేయవచ్చు. ఎల్‌ఓపిగారు ఒక మాట అన్నారు. మీరు ఆలోచన లేకుండా పెద్ద ఎత్తున స్కూల్స్ మొదలుపెట్టారు, అక్కడ సరైన ఫెసిలిటీస్ లేవు అన్నారు. ఆలోచన లేక కాదు అధ్యక్షా, ఒక లక్ష్యంతో మేము ఈ పాఠశాలలను స్టార్ట్ చేశాము.

బంగారు తెలంగాణ నిర్మాణం జరగాలి అంటే, తెలంగాణ ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి తెలంగాణ, ఆకుపచ్చ తెలంగాణ కావాలంటే, తెలంగాణలో మానవ వనరుల అభివృద్ధి ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసించే వ్యక్తులం కాబట్టి, ప్రభుత్వం కాబట్టి మేము ఈ నిర్ణయాలు తీసుకున్నాము. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నం చేయడం లేదు.కొన్ని గవర్నమెంటు స్కూల్స్‌లో ఎన్‌రోల్‌మెంటు తగ్గుతున్న మాట వాస్తవం.దాన్ని కూడా మేము చెకప్ చేస్తున్నాము. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను ఎట్లా అందించగలుగుతాము, అక్కడ వసతులు ఎలా క్రియేట్ చేయగలుగుతాము అనే విషయాలలో ఎల్‌ఓపిగారుగాని, రామచంద్రరావుగారు కాని, వారి అనుభవాన్ని బట్టి మాకు సూచనలు చేస్తే, తప్పకుండా ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకుని, పటిష్టం చేసే ప్రయత్నం చేస్తాము.

**శ్రీ ఎన్. రామచంద్రరావు:-** అధ్యక్షా, నా సజెషన్ మాత్రమే చెబుతున్నాను. నేను కూడా కేంద్రీయ విద్యాలయంలో చదువుకున్న వాడినే. నవోదయా స్కూల్స్ ఏ విధంగానైతే నడుస్తున్నాయో, అదే రీతిలో, అంతకంటే బాగా ఈ గురుకుల పాఠశాలలు నడవాలని నేను కోరుకుంటున్నాను. మన స్టేట్‌లో నడుస్తున్న స్కూల్స్ మంచి స్టాండర్డ్స్‌తో ఉండాలని కోరుకోవడం సహజం. రేపు మా మనవడినో, మనవరాలినో ఆ స్కూల్‌లో చేర్పించాలనే అభిప్రాయం మాకు కలగాలి. మనం విద్యా రంగం మీద రూ.17,000కోట్లు ఖర్చుపెడుతున్నాము. మరికొంత ఎక్కువ ఖర్చు అయినా కాని, పక్కా బిల్డింగులు, ఆట స్థలాలు వంటి సౌకర్యాలు ఏర్పడతాయి. అది కాకుండా పర్మనెంట్ టీచర్లు లేకపోవడం వలన education system కొంచెం దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఎందుకంటే పార్ట్‌టైం, కాంట్రాక్టు టీచర్ల కంటే, పర్మనెంట్ టీచర్లు ఎక్కువ బాధ్యతగా ఉంటారు. వారికిచ్చే సాలరీస్‌గాని, ఇన్సెంటివ్‌లు, ప్రమోషన్ల వలన వారికి చెప్పాలనే ఉత్సాహం, ప్రేరణ ఎక్కువ ఉంటాయి. It gives commitment to the Teachers. గతంలో కూడా మనం ఇక్కడ చెప్పుకున్నాము. కాంట్రాక్టు పద్ధతిలో మనం రాష్ట్రాన్ని నడిపాము అని. కనీసం ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లోనైనా పర్మనెంట్ స్టాఫ్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మా నల్గొండ జిల్లాలో సర్వేల్ స్కూల్‌కి చాలా పేరు ఉంది. మన ప్రస్తుత డిజిపితోపాటు మరెందరో ఐ.ఎ.ఎస్‌లు, ప్రముఖులు అక్కడ చదువుకున్నవారే. అక్కడ కూడా చాలా మటుకు పార్ట్‌టైం సిబ్బందితో నడుస్తున్నది. అటువంటి prestigious schoolsలో కూడా when they are running with part-time teachers అంటే it pains us. We have to think over it. కాబట్టి ఈ అంశం పైన నెగెటివ్‌గా మాట్లాడటానికి

ఏమీ ఉండదు. మేము పాజిటివ్ సలహాలు మాత్రమే చెబుతాము. ఇందులో రాజకీయం కూడా చేయవలసిన అవసరం కూడా లేదు.ఇది మన తెలంగాణ పిల్లల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశం.

మైనారిటీలతోపాటు అన్ని కులాలకు,మతాలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు. ప్రభుత్వానికి నా సజెషన్ ఏమిటంటే, బీదవాళ్లు ప్రతి కులంలో, ప్రతి మతంలోను ఉన్నారు. Mixed schools typeలో, ఈ స్కూల్స్‌లో economically backward classesకి కూడా రిజర్వేషన్ కల్పిస్తే చాలా బాగుంటుందని ఈ సభ ద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే economically backwardness is not connected with the caste. అటువంటి వారికి కూడా సహాయం చేయవలసిన అవసరం ఉంది.

దీనితోపాటు మనం ముఖ్యంగా ఆలోచించవలసింది శానిటేషన్ అండ్‌వాటర్ ఫెసిలిటీస్ మరియు ఆరోగ్యం. పిల్లలు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివేటప్పుడు అక్కడ మంచి వాతావరణం అవసరం. దీని కొరకు అక్కడ ఒక మెడికల్ ఆఫీసర్‌తోపాటు, క్లినిక్ లాంటిది ఏర్పాటుచేయాలి. ఎందుకంటే మేము యూనివర్శిటీలో చదివేటప్పుడు మాకో పర్మనెంటు క్లినిక్ ఉండేది. Of course, Universities are different. కాని ఈ రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లలకు సమీప గ్రామంలో ఉన్న ఒక మెడికల్ ఆఫీసర్‌ను లింక్ చేస్తే బాగుంటుంది. అలాగే పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం ఇస్తున్నారు. చాలా మంచి విషయమే. పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ చాలా అవసరం.

ఈ రెసిడెన్షియల్‌స్కూల్స్ బాగానే ఉన్నాయి. కాని కాలేజీల విషయంలో కూడా పిల్లలను మోటివేట్ చేసి, ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ వంటి కోర్సులు మాత్రమే కాకుండా, ఇంటర్మీడియట్‌లో సిఇసిగాని, హెచ్ఇసిగాని, అలాగే డిగ్రీ స్థాయిలో బి.ఎ., బి.కాం. వంటి కోర్సులలో చేరడానికి వారిని మోటివేట్ చెయ్యాలి. ఎందుకంటే social leadership will come from these types of courses. అందరూ ఇంజనీరింగు, మెడిసిన్ కోర్సులకు పోతే, సోషల్ లీడర్‌షిప్ ఉండదు. కాబట్టి ఈ ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ఇటువంటి కన్వెన్షనల్ కోర్సులను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది. నేను దీని గురించి గతంలో కూడా చెప్పాను. స్వచ్ఛంద సంస్థల సేవలను తీసుకుని, గ్రామాలలో దీని గురించి ప్రచారం జరిపితే బాగుంటుందని భావిస్తున్నాను. ఇంగ్లీషు మీడియంకి డిమాండ్ పెరగడం మంచిదే. మన దేశం నుండి ఇంగ్లీషు వాళ్లు వెళ్లిపోయారుగాని, ఆంగ్ల భాష వెళ్లిపోలేదు. అది మాత్రం గుర్తుపెట్టుకోవాలి. ఇంగ్లీషు అవసరాన్ని ఎవరూ కాదనరు.

చివరగా ఒక విషయం చెబుతాను. రూల్-28 క్రింద రెండు సంవత్సరాల క్రితం, నాకు తెలిసి వంద మంది ఉపాధ్యాయుల మీద, మంచి రిజల్ట్స్ రాక, డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఉద్దేశ్యం ఏదైనా కావచ్చు, కాని ఇంతమంది మీద చర్య తీసుకుంటే, వారు చేసిన తప్పు ఏమిటి? విక్టిమైజేషన్ క్రింద చేశారా ?ఫలితాలు రాక చేశారా, అనేటటువంటి అనుమానాలు ఉన్నాయి. గతంలో తెలంగాణ రాకముందు తీసుకున్న చర్యల కంటే ఎక్కువ ఈ రోజు వందలాది మంది టీచర్లు, లెక్చరర్ల మీద తీసుకోవడం జరిగింది. ఎందుకు ఈ విధంగా యాక్షన్ తీసుకున్నారనేది ప్రభుత్వం చెబితే బాగుంటుంది. చివరి కోరిక అధ్యక్షా, పక్కా బిల్డింగులు, పర్మనెంట్ స్టాఫ్, ఇలాంటివి ఉంటే తెలంగాణాలో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి. ఎందుకంటే మా నాన్నగారు, మా బ్రదర్ కూడా టీచర్స్. విద్యారంగం గురించి ఎటువంటి సహాయం కావాలన్నా, మా పార్టీ తరఫున, నా తరఫున కూడా ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

**శ్రీ పురాణం సతీష్ కుమార్:-** అధ్యక్షా, రెసిడెన్షియల్ స్కూల్స్‌పైన జరుగుతున్న ఈ లఘు చర్చలో మాట్లాడేందుకు అవకాశమిచ్చిన తమరికి మొదటగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు, ఆ నాటి ప్రస్తానంలో మన ఉద్యమ నాయకుడు నేటి మన ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు పదేపదే చెబుతుండేవారు- తెలంగాణకు పట్టిన సకల దరిద్రాలు పోవాలంటే దీనికి ఏకైక మార్గం విద్య. నాణ్యమైన విద్యను తెలంగాణ ప్రజలకు అందించినప్పుడు మాత్రమే ఈ సకల దరిద్రాలకు పరిష్కారం దొరుకుతుందని బలీయంగా నమ్మినటువంటి వ్యక్తి కెసిఆర్‌గారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో, ఆదరణతో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఉద్యమ సమయంలో ఏదైతే నినాదం చేసారో ఆ నినాదాన్నే విధానంగా చేసి, వచ్చిన మరుక్షణం నుంచి తెలంగాణలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్నారు.

గౌరవ ఎల్ఓపిగారు మాట్లాడుతూ, మొదట్లో ప్రభుత్వాన్ని అభినందించి, ముగింపులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో

నాడు తెలంగాణ ప్రాంతం, నేడు తెలంగాణ రాష్ట్రం. ఆ నాడు ఒక్క గుంటూరు జిల్లాలో ఎన్ని ప్రభుత్వ విద్యా సంస్థలున్నాయో, యావత్ తెలంగాణ ప్రాంతంలో, పది జిల్లాలలో కలిపి అన్ని విద్యా సంస్థలు లేకుండె. అది వాళ్ల చిత్తశుద్ధి. అది తెలుగుదేశం పార్టీ కావచ్చు, కాంగ్రెస్ పార్టీ కావచ్చు, వారు చేసిన నిర్లక్ష్యానికి నిదర్శనం. కాని నేడు ప్రభుత్వ విద్యను పకడ్బందీ ప్రణాళికతో ముందుకు తీసుకువెళుతున్నారు మన ముఖ్యమంత్రిగారు.

నేను ప్రైవేటు విద్యా వ్యవస్థకు వ్యతిరేకం కాదు. కాని ఈ రోజు కూలి,నాలి చేసుకుని బ్రతికే వ్యక్తికి కూడా నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందుబాటులోకి తెస్తూ, చర్యలు తీసుకుంటున్నారు. కాని ఆ నాడు తెలంగాణలో ఉన్న కార్పొరేట్ విద్యా సంస్థలను బాగుచేయడానికి, ఒక ప్రణాళికతో, ప్రభుత్వ విద్యను కుంటుపరిచే విధంగా ఆ నాటి పార్టీలు, ప్రభుత్వాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మనం చూశాము. అందుకొరకే యావత్ తెలంగాణలో ఉన్నటువంటి విద్యార్థులందరు కూడా మా చదువు మాకు కావాలి, మా రాష్ట్రం మాకు కావాలంటూ నినదించి, ఆ రోజున్నటువంటి సీమాంధ్ర పాలకుల మెడలు వంచి, కొట్లాడి తెలంగాణను తెచ్చుకోవడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలోని పాలకుల చిత్తశుద్ధి, మరియు ఈనాటి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మనం కంపేర్ చేసుకున్నట్లయితే ఆ రోజు 296 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే, ఈ రోజు 789 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి.

ఈ రోజు ఆర్థిక శాఖామాత్యులు విద్య కోసం కేటాయించే బడ్జెట్ ఏదైతే ఉందో దానిని ఒక ఖర్చుల పద్దు క్రింద కాకుండా, పెట్టుబడుల పద్దు క్రింద పెడుతున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. రాబోయే రోజులలో బంగారు తెలంగాణ నిర్మాణం కొరకు, పునర్నిర్మాణం కొరకు చేస్తున్నది ఖర్చుగా కాకుండా, పెట్టుబడిగా భావించి, మన ముఖ్యమంత్రిగారు దీనికి Capital Budget అని పేరు పెట్టి, విద్యా రంగాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. అలాగే ఒక విద్యార్థిపైన రూ.1.25 లక్షల వార్షిక వ్యయం చేస్తూ, కార్పొరేట్ స్థాయిలో పిల్లలకు విద్యను అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్‌గారి నాయకత్వంలో పనిచేస్తున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

వాళ్ల చిత్తశుద్ధి ఎలా ఉందంటే ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలు గత 67 సంవత్సరాలుగా కేవలం 134 మాత్రమే ఉండగా, ఈ మూడున్నర సంవత్సరాలలో 134 కొత్త రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువచ్చినటువంటి ఘనత తెలంగాణ రాష్ట్రప్రభుత్వానిది.

1.00 మ. కొత్తగా 51 ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఇనాగ్యురేట్ చేసుకున్న ప్రభుత్వం ఇది. మైనారిటీలకు సంబంధించి గతంలో కేవలం 12 రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రమే ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కొత్తగా 194 రెసిడెన్షియల్ స్కూల్స్‌ని(మొత్తం 206) ప్రారంభించిన ప్రభుత్వం టిఆర్‌యస్ ప్రభుత్వం. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పిన ఎల్‌ఓపి గారు గతంలో మినిస్టర్‌గా పని చేసి, మైనారిటీ విద్యార్థుల కోసం ఆనాడు కేవలం 12 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే పెదవి కూడా విప్పలేదు. మైనారిటీ విద్యార్థులను చదివించాలని, వాళ్లకు ఇంకా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలనే చిత్తశుద్ధి ఆ ప్రభుత్వాలకు లేకుండా పోయింది. వాళ్ల పెదవులు మూత పడ్డాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత, మైనారిటీలు చదువుకోవాలని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మైనారిటీ పిల్లలు పంక్చర్ షాపులు, హోటల్స్, లేకపోతే కిరాణా షాపుల్లో పని చేయకుండా, వాళ్లు కూడా చదువుకొని ఐఏయస్, ఐపియస్, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఈరోజు 194 కొత్త మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ప్రారంభించి టిఆర్‌యస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ ప్రభుత్వం ఎస్సీల పట్ల, ఎస్టీల పట్ల, బిసిల పట్ల, మైనారిటీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వమని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎల్‌ఓపి గారు తన ప్రసంగం ప్రారంభంలో అభినందిస్తూ మాట్లాడి, ముగింపులో ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆవిధంగా విమర్శించకపోతే నేను ఇవన్నీ మాట్లాడే అవసరం ఉండేది కాదు. రాష్ట్ర విభజన జరగక ముందు తెలంగాణలో బిసిలకు సంబంధించి కేవలం 19 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా మరొక 142 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించి, మొత్తం 161 రెసిడెన్షియల్ స్కూల్స్‌తో ముందుకు పోతున్న ప్రభుత్వం ఇది. ప్రభుత్వం బిసి లకు గొర్రెలు, చేపలు పంపిణీ చేస్తే – బిసిలు గొర్రెలు, మేకలు మేపుకొనే బతకాలా, చేపలు పెంచుకునే బతకాలా అని విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కులవృత్తులను తిరిగి పునరుద్ధరిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాడు చెప్పిన ఒక మాట వల్ల నేడు ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయి. కులవృత్తుల మీద ఆధారపడి బతుకుతున్న

వారిని కాపాడుతూ, బిసి విద్యార్థుల కోసం మొత్తం 161 రెసిడెన్షియల్ స్కూల్స్‌ని నిర్వహించడం జరుగుతోంది. బిసిలు ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు కాకూడదా అని మాట్లాడిన వారి హయాములో కేవలం 19 రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రమే ఉండేవి. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 2014లో ఎస్‌సి రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం బడ్జెటులో రూ.402కోట్లు కేటాయిస్తే, మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.1151కోట్లు కేటాయించడం జరిగింది. ట్రైబల్స్ కోసం రూ.79కోట్లు 2014లో కేటాయిస్తే, మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 246కోట్లు కేటాయించడం జరిగింది. విచిత్రం ఏమంటే – మైనారిటీ, బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం బడ్జెటులో ఒక్క రూపాయి కూడా కేటాయించిన దాఖలాలు లేవు. కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనారిటీల కోసం రూ.425కోట్లు, అదే విధంగా బిసి లకు రూ.161కోట్లు కేటాయించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం ఇది. ప్రతిపక్షాల వాళ్లు ప్రభుత్వ చిత్తశుద్ధి గురించి మాట్లాడుతున్నారు. మరి వారి హయాములో తెలంగాణ ప్రాంతంలో ఒక్కటంటే ఒక్కటి గవర్నమెంటు రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ కూడా లేకుండె. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 53 గవర్నమెంటు రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసి చిత్తశుద్ధిని చాటుకుంటున్న ప్రభుత్వం ఈ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం.

కెజి టు పిజి గురించి వాళ్లు మాట్లాడుతూ బోర్డు పెడితే సరిపోదని విమర్శించారు. కెజి టు పిజి విద్యను అందించడంలో భాగంగా, విద్య కోసం పాటు పడుతూ సామాన్య ప్రజానీకం పిల్లలు కూడా కార్పోరేటు స్థాయిలో చదువుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈసందర్భంగా ఒక చిన్న ఉదాహరణ చెప్పి ముగిస్తాను. నేను, నారదాసు లక్ష్మణరావు గారు ఇద్దరమూ కలిసి ఒక మైనారిటీ స్కూల్‌కి వెళ్లాము. అక్కడ పిల్లల పేరెంట్స్‌ని అడినపుడు, వాళ్లు చెబుతుంటే నిజంగా మా కళ్ల వెంట నీళ్లు వచ్చాయి. గౌరవ ఎల్‌ఓపి గారు ఇక్కడ ఉంటే బాగుండేది, వారి దృష్టికి తీసుకొచ్చే వాణ్ణి. వాళ్లు చెప్పిందేమంటే

ہماری زندگی میں ہم کبھی نہیں سوچے کہ ایسے اسکول میں ہمارا بچہ پڑھے گا۔ اور ہمارے بچّا ایسی یونیفارم پہنے گا۔ ہمارا بچّا ایسے نرم بستر پر سوئے گا۔ ایسا نہیں سوچے تھے۔ جناب کے سی آر صاحب کو ہماری اللہ سے دعا ہے اور ہمیشہ رہے گی، کہ کے سی آر صاحب کی سرکار اور بیس سال تک اس تلنگانہ ریاست میں رہے بول کر ہم اللہ سے دعا کریں گے۔

ఆ పేరెంట్స్ చెప్పింది విన్న తర్వాత మా కళ్లల్లో నీళ్లు వచ్చాయి. ప్రజలకోసం ఏర్పాటైన ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజలకు అందించిన ఫలాలు ఆ ప్రజల ద్వారా రెఫ్లెక్ట్ అయినపుడు, ఆ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న మేము చాలా ఆనందపడ్డాం. ఈరోజు ప్రతిపక్షాలకు అవేమీ కనబడడం లేదు. ప్రతిపక్షాలు కేవలం విమర్శల కోసమే మాట్లాడుతున్నాయి తప్ప, ఒక ప్రతిపక్షంగా సభలో ఎక్కువ సేపు మాట్లాడిన సందర్భం లేదు. అంటే ఈ విద్య విషయంపై మాట్లాడడానికి వాళ్ల దగ్గర సబ్జెక్టు లేదు. వాళ్లు అడగదలుచుకున్నదంతా ప్రభుత్వమే చేస్తున్న సందర్భంలోవాళ్ల దగ్గర సబ్జెక్టు లేక ఎక్కువ మాట్లాడలేక పోయారు. గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని ఈరోజు ఒకటి వేడుకుంటున్నాను. ప్రభుత్వ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. దయచేసి ఆ విషయాన్ని ఒకసారి మళ్లీ ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ స్కూల్స్‌లో కానీ, కాలేజీలలో కానీ మంచి మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించేందుకు, అక్కడ మంచి వాతావరణం కల్పించేందుకు, ఎమ్మెల్యేలతోబాటు ఎమ్మెల్సీలుగా మా సిడిపి నుంచి మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మంచి విద్యనందిస్తే ఈ రాష్ట్రంలో సకల సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎమ్మెల్సీ సిడిపి నుంచి మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి, నిర్మల్, ఆదిలాబాదు, కొమురంభీమ్ –అసీఫాబాదు, మంచిర్యాల ఈ నాలుగు జిల్లాలలో మౌలిక సదుపాయాల కల్పనలో నేను కూడా భాగస్వామిని అవుతానని మనవి చేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఫారూఖ్ హుస్సేన్:–** అధ్యక్షా, లఘు చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ఎల్‌ఓపి గారు ముందు మాట్లాడుతూ స్వాగతం పలికారు, ముగింపులో మాత్రం వేరే వేరేగా మాట్లాడారు. వాళ్లు సభలో ఉంటే బాగుండేది. సంతోష్‌కుమార్ గారు మాత్రమే వారి పార్టీ తరఫున సభలో ఉన్నారు. జర నోట్ చేసుకొని ఎల్‌ఓపి గారికి చెప్పమని సంతోష్ కుమార్‌గారిని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీలో మార్పు తెచ్చుకుంటే బాగుంటుందని నా మనవి. ఎందుకంటే వాళ్లు 55 సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని పనులను మేము చేస్తున్నాం. గతంలో మైనారిటీలకు కేవలం 12 రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రమే ఉండేవి. కానీ

ఈ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలల్లోనే మైనారిటీలకు 194 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను మంజూరు చేసింది. దాంతో తెలంగాణాలో మొత్తం 206 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అయ్యాయి. నేను బిసి, ఎస్సీ వెల్ఫేర్ కమిటీలలో సభ్యునిగా ఉన్నాను. బిసి వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో మేము ఆయా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను విజిట్ చేశాం. అక్కడ సదుపాయాలు, ఆహార పదార్థాల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నాం. సరే, ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినప్పుడు ఎక్కడైనా తప్పు జరగవచ్చు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగ్గా ఉందా, స్టాఫ్ సరిపడ ఉన్నారా లేదా తదితర విషయాలను నోట్ చేసుకొని సంబంధిత అధికార్లు, కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ సందర్భంగా నాకు ఉర్దూలో ఒక సామెత గుర్తుకు వస్తోంది.

"ناچنے نہیں آیا تو آنگن تیڑا" یہ بات اپوزیشن کے لئے ہے کہ آپ لوگ جو پچپن سال حکومت کیئے ہیں۔ اور آپ لوگوں کے پاس جو کام نہیں ہوا ہے، وہ کے سی آر صاحب کی حکومت میں ہورہا ہے۔

కెసిఆర్ గారి పేరు చరిత్రలో రాయబడుతుంది.

"جب تک سورج چاند رہے گا"
"کے سی آر تیرا نام رہے گا"

డెప్యూటి సియం శ్రీహరి గారు కూడా 24 గంటల్లో 18 గంటలు రెవ్యూ చేస్తున్నారు. మంచి చెడూ ఏమేమి పనులు చేయాలో అవన్నీ చేస్తున్నారు. మొన్న కెసిఆర్ గారు జరిపిన ఐదు గంటల రెవ్యూ మీటింగులో శ్రీహరిగారు కూడా పాల్గొని అవసరమైన ఇన్‌స్ట్రక్షన్స్ తీసుకున్నారు.

ఏ భాష మీద కూడా మాకు కోపం లేదు. ఇంగ్లీషు నేర్చుకోవాలి. తెలుగు గడ్డ మీద పుట్టారు కాబట్టి తెలుగు నేర్చుకోవాలి. ఉర్దూ నేర్చుకోవాలి. ఈరోజు మా ముస్లిం సోదరులకు నమాజు అవకాశం కూడా ఇచ్చారు. పెద్దలతో ఎలా ఉండాలో నేర్చుకునే అవకాశం కెసిఆర్ గారు ఇచ్చారు. గజ్వేల్, సిద్ధిపేట, దుబ్బాక, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, జహీరాబాదు, ఆదిలాబాదు, పెద్దపల్లి, నిజామాబాదు, వరంగల్ లో చాలా స్కూల్స్‌ని విజిట్ చేయడం జరిగింది. బిసి స్కూల్స్ కావచ్చు, ఎస్సీ స్కూల్స్ కావచ్చు, అక్కడ ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి, అక్కడ పిల్లలకు ఇస్తున్న భోజనం ఎలా ఉంది అనే విషయాలను పరిశీలించాం. సన్నబియ్యంతో అన్నం, చికెన్, కోడిగుడ్లు, మంచి కూరలతో పెడుతున్నారు. గజ్వేల్‌లో ఒకనాడు అనుకోకుండా ఒక స్కూల్‌కి పోతే, అక్కడ ఉన్న పేరెంట్స్‌ని అడిగాను. ఏమయ్యా, సంగతేంటి, మీ పిల్లలు ఎలా ఉన్నారని అడిగితే, వాళ్లు ఏడుస్తూ చెప్పారు. మా జీవితంలో మా పిల్లలకు ఇంత మంచి భోజనం దొరుకుతుందని కానీ, ఇంత మంచి బట్ట దొరుకుతుందని కానీ, ఇంత మంచి పరుపు మీద పిల్లలను పడుకోబెడతామని కానీ, ఇంత మంచి విద్య దొరుకుతుందని కానీ మాకు ఆలోచన లేకుండె. ఒక మేనమామగా, ఒక పెద్ద కొడుకుగా కెసిఆర్ గారు చేస్తున్నారు, ఆయన దయ వల్ల ఈ స్కూల్స్ నడుస్తున్నాయి, ఈరోజు సంతోషంగా ఉన్నామని ఏడుస్తూ చెప్పారు.

اللہ تعالی سے ہم دعا کریں گے کہ کے سی آر صاحب کی صحتیابی رہے، اور عمر درازی رہے۔ تو لحاظ میں گزارش کرتا ہوں، اور وقت کی کمی کی وجہ سے میں آپ کو یہ بتانا چاہتا ہوں۔

తెలుగులో ఒక పాట ఉంది. దానికి విరుద్ధంగా ఇప్పుడు నేను పోనమ్మో ప్రైవేటు స్కూల్‌కి, నేను పోతనమ్మో గవర్నమెంటు స్కూల్‌కి – నేను పోను బిడ్డో ప్రైవేటు హాస్పిటల్‌కు, నేను పోతనమ్మో గవర్నమెంటు హాస్పిటల్‌కు... అనే పరిస్థితి వచ్చింది, ఆవిధంగా కెసిఆర్ హయాములో మార్పులు జరుగుతున్నాయి. గవర్నమెంటు స్కూల్స్, హాస్పిటల్స్ మాత్రమే నడుస్తాయి. ప్రైవేటు హాస్పిటల్స్‌కు పోను అనే పరిస్థితి వచ్చింది. ప్రైవేటు కాలేజీలు నారాయణ, చైతన్య నడవవు. నారాయణ... నారాయణ అయిపోతడు. కాబట్టి దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

నేను కొన్ని కవితలు రాసుకొని వచ్చాను, ఎల్‌ఓపి గారుంటే వినిపిద్దామనుకున్నాను. సంతోష్‌కుమార్ గారూ, దయచేసి వీటిని వారికి తెలియజేయండి.

"ہم آہ بھی کرتے ہیں"
"ہم آہ بھی کرتے ہیں تو ہو جاتے ہیں بدنام"
"وہ قتل بھی کرتے ہیں تو چرچا نہیں ہوتا"

మంచి పని జరుగుతుంటే మంచి పని అని చెప్పాలి, చెడ్డ పని జరుగుతుంటే చెడు అని చెప్పాలి. మీరు ప్రతిపక్షంలో ఉన్నారు, మీరు అపోజిషన్ లీడర్‌గా కన్‌స్ట్రక్టివ్‌గా చేయెత్తి చూపించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం మార్పులు తెస్తుంది, కాదనడం లేదు. ప్రభుత్వం దేనికైనా

సిద్ధంగా ఉంది. నేను ఒకనాడు ముఖ్యమంత్రిగారి దగ్గర కూర్చొని ఉన్నాను. అప్పుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గారు వచ్చి, సార్ మా రెసిడెన్షియల్ స్కూల్‌కి పర్మనెంటు బిల్డింగు కావాలని అడిగారు. ముఖ్యమంత్రిగారు వెంటనే కలెక్టర్‌గారితో మాట్లాడి, రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి గవర్నమెంటు ల్యాండ్ లేకపోతే ప్రైవేటు ల్యాండ్ అక్వైర్ చేయండి, ఎంత డబ్బయినా సరే అని చెప్పడం జరిగింది. ప్రతి కలెక్టర్‌తో టచ్‌లో ఉంటూ, ఇటు మంత్రిగారు అటు ముఖ్యమంత్రిగారు ఇంత మంచి పనులు చేస్తుంటే వీరు ఆవిధంగా విమర్శించడం భావ్యం కాదు. ఇప్పుడు పెట్టిన విత్తుకు ఇప్పుడే కాయలు రావు. 15, 20 సంవత్సరాల తర్వాత ఆ కుటుంబాలకు ఫలాలు అందితే, ఆ కుటుంబాలు ఎంతో ఆనందపడతాయి. ఈ ప్రపంచం ఉన్నన్ని దినాలు కెసిఆర్ గారిని వాళ్లు మరచిపోరని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ ఛైర్మన్ః–** రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు మరియు కళాశాలల ఏర్పాటుపై చర్చ ముగిసిందని ప్రకటిస్తున్నాను. రేపు మంత్రిగారు తగిన సమాధానం ఇస్తారు. శుక్రవారం, నవంబర్ 17, 2017 ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

నవంబర్ 17, 2017 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(Then the House adjourned at 1.15 P.M. to meet again at 10.00 A.M. on 17th November, 2017.)

* * *

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**